విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శుక్రవారం 14 నవంబరు 2025 8 పేజీలు

శిథిలావస్థలో టిడ్కో గృహాలు

- అసాంఘీక కార్యకలాపాలకు ఆవాసకేంద్రాలుగా ఇళ్లు
- పట్టించుకోని అధికారులు
- పేదల నుంచి నగదు వసూలు చేసి ఇళ్లు ఇవ్వకపోడం దారుణం
- టిడ్కో గృహాలు పరిశీలనలో దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-తిరువూరు: శిథిలావస్థలో టిడ్కో గృహాలు ఉన్నాయని, 1537 టిడ్కో గృహాలు ఇప్పటికీ లబ్ధిదారులకు అందకపోవడం పేద ప్రజల భవిష్యత్తుతో చలగాటం ఆడుతున్నారని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని పిటి కొత్తూరు గ్రామంలోని టిడ్కో గృహాలు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా దోనేపూడి శంకర్ మాట్లాడుతూ పట్టణంలో సీఎం చంద్రబాబునాయుడు రెండు రోజుల క్రితం శ్రీకారం చుట్టిన పీఎం ఆవాస్ యోజన గృహాలకు 3 లక్షల 16 వేల ఇళ్ళ గృహప్రవేశం చేసారు. అయితే ఎన్టీఆర్ జిల్లాలో ఏడు సంవత్సరాలగా ముడిపడని తిరువూరు నియోజకవర్గ టిడ్కో గృహాలను ఇకనైనా వెంటనే నిధులు మంజూరు చేసి, పునరుద్ధరణ పనులు చేపట్టి కనీసమైన మౌలిక సదుపాయాలు చేపట్టి నిరుపేద లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. 2018లో నాటి ప్రభుత్వం లబ్ధిదారుల వద్ద నుండి రూ.25,000, రూ.50,000, రూ.75,000లను వసూలు చేసి నేటికీ గృహాలు ఇవ్వకపోవడం దారుణమని, ఇది ప్రజలను వంచించటమేనని దోనేపూడి శంకర్ అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం నిదర్శనమే ఇప్పటివరకు లబ్ధిదారులకు టిడ్కో గృహాలు అందకపోవటం అని అన్నారు. పేదల బస్తీలుగా ఉండాల్సిన టిడ్కో గృహాలు అసాంఘిక కార్యకలాపాల ఆవాస కేంద్రాలుగా మారిపోతున్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నరకాలం గడుస్తున్నా నేటికి ఎమ్మెల్యేలు గానీ, ఎంపీలు గాని టిడ్కో గృహాల గృహప్రవేశంపై నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఎంపీ కలహాన్ని పక్కనపెట్టి టిడ్కో గృహాల గృహప్రవేశంపై తక్షణమే సమయత్వం కావాలని, ఆ వైపుగా మౌలిక సదుపాయాలు కలగజేసి ప్రజలకు ఆసరా మిగతా 2 లో ...

రాముడునాయుడు మృతికి ముప్పాళ్ళ సంతాపం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్: సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి రామునాయుడు అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని సీపీఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్తు ప్రజా ఉద్యమాలలో రాణించాల్సిన రామునాయుడు మరణ వార్త విని ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త తీవ్ర ఆవేదనకు గురి అయ్యారని అన్నారు. రామునాయుడుకు నా జోహార్లు, వారి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, సహచర పార్టీ కార్యకర్తలకు సంతాప, సానుభూతులను తెలియజేస్తున్నాను.

గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్య అధికారులు ఆరోగ్య, ఆశా, ఎంఎల్‌హెచ్‌పీలు సమన్వయంతో నిరంతరం విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మాతృ మరణాల నివారణే ప్రాధాన్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాతృ మరణాల సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైరిస్కు గర్భిణీ స్త్రీలను, డాక్టర్లు, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని చెప్పారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.విజయలక్ష్మి, డిసిహెచ్ఎస్ డాక్టర్ రంగారావు, ఐసిడిఎస్ పి.డి ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకతతో ధాన్యం కొనుగోళ్లు : హరిబాబు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆరుగాలం కష్టించి రైతులు పండించిన పంటలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చిత్తశుద్ధితో..పారదర్శకతతో కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తుందని డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు పేర్కొన్నారు. స్థానిక డీసీఎంఎస్ కార్యాలయంలో 'ధాన్యం కొనుగోలుపై అవగాహనా శిక్షణా సదస్సు' గురువారం జరిగింది. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు ధాన్యం కొనుగోలు ప్రక్రియ, డిజిటల్ రికార్డింగ్, రైతుల నమోదు విధానాలపై విపులంగా అవగాహన కల్పించారు. ప్రతి క్లస్టర్‌కి ముగ్గురు సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, హెల్పర్ నియమించారు. అదేవిధంగా డేటా ఎంట్రీ ఆపరేటర్‌లకు లాగిన్ విధానం, డేటా ఎంట్రీ విధి విధానాలు కూడా వివరణాత్మకంగా తెలియజేశారు. అనంతరం వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ రైతు కష్టానికి గిట్టుబాటు ధర ఇవ్వడం మిగతా 2 లో ...

నాగేశ్వరరావు జీవితం ఆదర్శనీయం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్

విశాలాంధ్ర-చల్లపల్లి : అద్దాడ దుర్గా నాగేశ్వరరావు జీవితం ఆదర్శనీయమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్ కొనియాడారు. వక్కల గడ్డ గ్రామానికి చెందిన ప్రజానాట్యమండలి కళాకారుడు, కవి, రచయిత అద్దాల దుర్గా నాగేశ్వరరావు మూడవ వర్ధంతి గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ. ప్రజానాట్యమండలి కళాకారుడుగా ఏడి నాగేశ్వరరావు అనేకమంది కళాకారులను తయారుచేసారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు తమ కళల ను జోడించి ప్రజలను చైతన్య పరచటంలో నాగేశ్వరరావు పాత్ర అమోఘం అన్నారు. అనేక నాటకాలను రచించి, నటించి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ భావజాలాన్ని ఉనికి పుచ్చుకున్న నాగేశ్వరరావు వక్కలగడ్డ గ్రామంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించారన్నారు. స్వతహాగా ఉపాధ్యాయుడైన ఆయన అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దారని కొనియాడారు. తొలుత పార్టీ నాయకులు కార్య కర్తలు ఏడి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మిగతా 2 లో ...

ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ డీకే బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పక్వానికి రాకుండానే వరి పైరును కోయరాదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రైతులను కోరారు. ఈ మేరకు గురువారం పెడన మార్కెట్ యార్డ్ లోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం సందర్శించారు. పెడన, మడక గ్రామాలకు సంబంధించి ధాన్యం కొనుగోలు వివరాలను సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలోని నందమూరు గ్రామంలో విశాల సహకార పరపతి సంఘము రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడి షెడ్యూల్ రికార్డులను, గోతం సంచలనం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ గత సంవత్సరం కొంతమంది రైతులు తమ ప్రక్కన ఉన్న వరి పైరులను యంత్రాల ద్వారా పోస్ట్ ఉంటే వారి పైర్లను కూడా పక్వానికి మిగతా 2 లో ...

సహకారంగాన్ని బలోపేతం చేయాలి

కలెక్టర్ కృతికా శుక్ల

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లాలో సహకారంగాన్ని బలోపేతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల కోరారు. సహకార శాఖ కార్యకలాపాల పై గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కృతిక శుక్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సహకార అభివృద్ధి కమిటి అద్వర్యంలో పలువిషయాలు చర్చించారు ఇందులో బాగంగా బహుళ ప్రయోజన సౌకర్యాల కేంద్రం (ఎంపిఎఫ్సి) గోడౌన్లు, ప్రాధమిక వ్యవసాయ సంఘాలు కంప్యూటరీకరణ, ప్రాధమిక వ్యవసాయ సంఘాలు ద్వారా పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాట్లు, పల్నాడు జిల్లా అభివృద్ధి , ప్రాధమిక వ్యవసాయ సంఘాల ద్వారా కోల్డ్ స్టోరేజీల నిర్మాణం కోసం ప్రతిపాదిత 5 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళిక, ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాల ఏర్పాటు తదితర విషయాలపై మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

శిథిలావస్థలో టిడ్కో గృహాలు

కలిగించాలని, వేలాది రూపాయలు డిపాజిట్ చేసిన లబ్ధిదారుల ఆగ్రహానికి గురికాకుండా ప్రజలకు మేలు చేయాలని కోరారు. ప్రతి లబ్ధిదారికి హక్కుగా గృహాలు అందే వరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. టిడ్కో గృహాల్లో అర్హులైన నిరుపేద కుటుంబ తక్షణమే పట్టణాల్లో 2 సెంట్లు, పల్లెల్లో 3 సెంట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని శంకర్ కోరారు. అసెంబ్లీలో నిరుపేద కుటుంబాల కోసం సీపీఐ చేసిన నిరసనలు ధర్నాకి స్పందించి నారా చంద్రబాబునాయుడు ఇస్తానన్న ఇళ్ల స్థలాలను ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. కాలం గడుస్తున్న కొద్దీ ప్రజలు అద్దె ఇళ్లల్లో ఇబ్బందులు పడుతూ ఇకనైనా మాకు సొంత ఇల్లు వస్తాయని ఆశగా చూస్తున్న కుటుంబాలకు మీరు ఏం సమాధానం చెప్తారని ఎదురుచూస్తున్న వారికి ఊరట కలిగించకపోతే సీపీఐ ఎన్టీఆర్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున లబ్ధిదారులతో కలిసి గృహ ప్రవేశం చేస్తామని దోనేపూడిశంకర్ అన్నారు. ప్రతి పేదవాడి సొంత ఇంటి కల సాకారం కావాలని ఆయన అన్నారు. ఇల్లు లేని వారికి స్థలంతో పాటు ఇల్లు కట్టుకునేందుకు ఇసుక, సిమెంటు, రూ.5లక్షలు ఇల్లు కట్టుకునేందుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల డేవిడ్, నియోజకవర్గ కార్యదర్శి ఎస్కె నాగుల్‌మీరా, జిల్లా కౌన్సిల్ సభ్యులు కొట్టు రమణరావు, పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, షేక్ సుభాని, గంపలగూడెం మండల కార్యదర్శి గౌర్రాజు రామకృష్ణ పాల్గొన్నారు.

నాగేశ్వరరావు జీవితం ఆదర్శనీయం

అద్దాడ ప్రసాద్ బాబు, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్ పిచ్చయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు అరాష్ట్ర నాయకులు హనుమానులు సురేంద్రనాథ్ బెనర్జీ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి, మల్లుపెద్ది అజయ్ బాబు రిటైర్డ్ ఈ వో ఆర్ డి దాసి సీతారామరాజు లు నాగేశ్వరావు తో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నక్కా శ్రీనివాసరావు, కొల్లూరు శ్రీధర్, నాగేశ్వరరావు కుమారులు వెంకటేశ్వరరావుమోహన్ తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారుడు ఆర్.పిచ్చయ్య ఆలపించిన విప్లవ గేయాలు ఆహుతులను ఆలోచింపచేసాయి.

పారదర్శకతతో ధాన్యం కొనుగోళ్లు : హరిబాబు

మా బాధ్యతే కాదు..మా కర్తవ్యమన్నారు. ప్రతి ధాన్యాన్ని న్యాయమైన ధరకే కొనుగోలు చేస్తామని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో పారదర్శకంగా తూకం జరుగుతుందని, రైతుల ధాన్యాన్ని మద్దతు ధరలకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతు పక్షాన నిలబడటమే మా ధ్యేయమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం పట్ల కట్టుబడి ఉంటుందన్నారు. రైతుల చెమట విలువైన ప్రతి గింజకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ-కొనుగోలు ప్రక్రియ స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు ఆధ్వర్యంలో పారదర్శకంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న సిబ్బంది ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లిఎన్స్ ఎండీ తులసీ, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ హరగోపాల్, డీసీఎంఎస్ సిబ్బంది రైతుసేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

రాకుండానే కోయడం జరిగిందన్నారు. ఈసారి అలాకాకుండా పక్వానికి రాని వరి పైరును తొందరపడి కోయరాదని కలెక్టర్ రైతులకు సూచించారు. అంతేకాకుండా అవసరమైతే రైతులకు సంబంధిత యంత్రాల యజమానులతో మాట్లాడిపంట కోసే విధంగా సహకారం అందిస్తామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తదనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గూడూరు పెడన మండలాల్లో వరి ధాన్యం కొనుగోలుకు సిబ్బంది ఎంత మేరకు సిద్ధంగా ఉన్నారో ఆరా తీయడానికి పరిశీలనకు వచ్చామన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ పద్మావతి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాం ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడీలు మణిధర్ రమాదేవి,, గూడూరు తహసిల్దార్ రాజ్యలక్ష్మి, డిటి ఆంజనేయులు, పెడన ఆర్ఐ విజయలక్ష్మి, పెడన మండల వ్యవసాయ శాఖ అధికారి సజ్జా. జెన్నీ, గ్రామ వ్యవసాయ సహాయకులు పూజిత, ప్రభాకరు , సుమ్మ కీర్తి, మీనాక్షి సుభాష్ తదితర అధికారులు పలువురు రైతులు పాల్గొన్నారు.

సహకారంగాన్ని బలోపేతం చేయాలి

చర్చించారు. సాధారణ సేవా కేంద్రాలు, ప్రతి సంఘములో మృత్తిక పరీక్షా కేంద్రముల (సోయిల్ టెస్టింగ్ సెంటర్స్) ఏర్పాటు, ప్రాథమిక వ్యవసాయ సంఘాల ద్వారా పనిచేయడానికి గ్యాస్ ఏజెన్సీ, ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన అమలు, కారుమంచి ప్రాథమిక వ్యవసాయ సంఘం ధాన్యం నిల్వ గోడౌన్, బహుళార్థసాధక సౌకర్యాల సేవా కేంద్రాల గోడౌన్ల కార్యక్రమాల పై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా సహకార అధికారి ఎం.నాగరాజు, డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ తిరుపతయ్య, జిల్లా పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

పి.బి. సిద్ధార్థ పూర్వ విద్యార్థుల సంఘం

స్వర్ణోత్సవ సమ్మేళనం లోగో ఆవిష్కరణ

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల స్వర్ణోత్సవాల సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం సమ్మేళనం వచ్చే ఫిబ్రవరి 21, 22 తేదీల్లో ఘనంగా నిర్వహిస్తామని సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, పి.బి. సిద్ధార్థ కళాశాల కన్వీనర్ నిమ్మగడ్డ లలితప్రసాద్ వెల్లడించారు. గురువారం కళాశాలలోని వెబినార్ హాలులో పి.బి. సిద్ధార్థ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం స్వర్ణోత్సవాల లోగోను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ మాట్లాడుతూ పూర్వవిద్యార్థి అయిన తాను సిద్ధార్థతో 39 సంవత్సరాల అనుబంధాన్ని కలిగి ఉన్నానని సంతోషం వ్యక్తంచేశారు. ప్రస్తుతం 24 యూజీ ప్రోగ్రాంలతో, 8 పీజీ కోర్సులతో రాష్ట్రానికే గర్వకారణంగా పి.బి.సిద్ధార్థ కళాశాల నిలిచిందన్నారు. పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కన్వీనర్ బోడేపూడి అమరేంద్ర, ఆహ్వాన సంఘ బాధ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ గత యాభై ఏళ్లలో సిద్ధార్థ కళాశాలలు అందించిన సేవలు నిరుపమానమని, ఈ ఘనమైన వారసత్వాన్ని ముందుకు తీసుకెళతామన్నారు. కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, కళాశాల డీన్ ఆచార్య రాజేష్ సి. జంపాల, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.మనోరంజని తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యత

క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలి
జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర -విజయవాడ: ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ క్షేత్రస్థాయి అధికారులు విస్తృత తనిఖీలతో నిరంతర పర్యవేక్షణ తప్పనిసరని.. అలసత్వానికి తావులేకుండా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుంచి ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పండగల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆలయాల వద్ద పటిష్ట భద్రత, రక్షణ ఏర్పాట్లు, సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెట్రోలు బంకులు, థియేటర్లు వంటివాటిని కూడా ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించి.. ఏవైనా లోటుపాట్లు ఉంటే నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొని, సరిదిద్దుకునేలా చూడాలన్నారు. మార్గదర్శకాల ప్రకారం అగ్నిమాపక వ్యవస్థలు ఉండాల్సిందేనని.. ప్రజల భద్రతతో ముడిపడిన విషయాల్లో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. శిథిలావస్థ భవనాల విషయంలోనూ నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, ఆర్డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో శ్రీనిధి స్కూల్

విశాలాంధ్ర-తిరువూరు:విద్యార్థుల ప్రతిభ శ్రీనిధి స్కూల్ కి చెందిన విద్యార్థులు కరాటే లో ప్రతిభ ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా వారు ఆదివారం దేవరకొండ నల్గొండ జిల్లా లో నిర్వహించిన కరాటే పోటీలలో కటా విభాగంలో యు.కెజి చదువుతున్న నండికొల్ల నిశ్చయ నిస్సి సబ్ జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం, జూనియర్ కటా విభాగంలో జొనాదుల నాగ చైతేష్ ప్రథమ స్థానం సాధించారు ,ప్రత్యేక ఈ విజయం సాధించినందుకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ మరకాల రేవంత్ ను, మరియు గెలుపొందిన విద్యార్థులను శ్రీనిధి స్కూల్ కరెస్పాండెంట్ ముత్యాల కిషోర్ బాబు,ప్రిన్సిపాల్ వెంకటనారాయణ,హై స్కూల్ ఇంచార్జ్ సునీల్,ప్రైమరీ ఇంచార్జ్ పద్మావతి,స్కూల్ యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

అభయాంజనేయస్వామి శిఖర శిలా ధ్వజస్తంభ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : విజయవాడ రూరల్ మండలంలోని నున్నలో పోలవరం కట్టపై వేంచేసిన శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానం నూతన శిఖర శిలా ధ్వజస్తంభ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవాలు గురువారం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం విష్వక్సేనరాధన, గోపూజ, పుణ్యాహవచనము, పంచగవ్యారాధన, ఆకల్మష హోమం, వాస్తు హోమం, చతుర్దశ కలశ స్థాపన, నీరాజన తదితర ప్రత్యేక పూజలతో మూడు రోజుల కుంభాభిషేక మహోత్సవాలకు అంకురార్పణ చేశారు. అలాగే సాయంత్రం యజమాన దీక్ష, రక్షా బంధనం, మేదిని పూజ, అంకురారోపణ అగ్ని మథనం, కుంభారాధన, పంచసూక్త హోమం, విశేష హోమం, నిరాజనం, చతుర్వేద స్వస్తి వంటి పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రతిష్ఠాపన ఆచార్యులు శ్రీమాన్ నల్లూరి జగదీష్ కుమార్ పర్యవేక్షణలో ఆగమ ప్రవర, దేవస్థానం ప్రధానార్చకుడు శ్రీమాన్ రొంపిచర్య హనుమంతాచార్యుల ఆధ్వర్యంలోని రుత్వికుల బృందం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ పూజలలో దంపతులు పీటలపై కూర్చుని పూజలు నిర్వహించారు. పోలవరం కాల్వ నిర్మాణ సమయంలో ఆంజనేయస్వామి విగ్రహం బయల్పడగా, అప్పటి నుంచి స్థానికులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు. కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేసే పోలవరం కుడి ప్రధాన కాల్వ కట్టపై వేంచేసిన స్వామి ఆలయంలో శిఖర శిలా ధ్వజస్తంభ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవాలను నిర్వహించాలని ఆలయ అభివృద్ధి కమిటీ నిర్ణయించింది. అందులో భాగంగానే మూడు రోజులపాటు వివిధ రకాల పూజలు జరగనున్నాయి. తొలి రోజున నున్న, పాతపాడు, కుందావారి కండ్రిక, సూరంపల్లి, ముస్తాబాద తదితర గ్రామాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

జాతీయస్థాయి ఈత పోటీలకు కేబీఎన్ విద్యార్థి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 ఈత పోటీల్లో తమ కాలేజీ విద్యార్థి పాలపాటి కిరణ్ స్వర్ణపతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కేబీఎన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.విజయ్ బాబు చెప్పారు. గురువారం కాలేజీలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 400 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగంలో స్వర్ణపతకం, 100 మీటర్ల ఫ్రీ స్టైల్ లో కాంస్య పతకాలను కిరణ్ గెలుపొందినట్లు చెప్పారు. త్వరలో ఢిల్లీ జరుగబోయే 400 మీటర్ల ఫ్రీ స్టైల్ పోటీలకు మన రాష్ట్రం తరపున కిరణ్ ప్రాతినిధ్యం వహిస్తాడన్నారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు, పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు విజేతను అభినందించి, సత్కరించారు.

సైబర్ఎడ్జ్‌ను ప్రారంభించిన టాటా ఏఐజీ

విశాలాంధ్ర-విజయవాడ : భారతదేశంలోని ప్రముఖ సాధారణ బీమా సంస్థలలో ఒకటైన టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని సంస్థలు, స్టార్టప్‌లు, ఎమ్ ఎస్ఎమ్ఇలను పెరుగుతున్న సైబర్ దాడులు, డేటా ఉల్లంఘనల ముప్పు నుంచి రక్షించడానికి రూపొందించిన సమగ్ర సైబర్ బీమా పరిష్కారమైన సైబర్ ఎడ్జ్‌ను ప్రారంభించినట్లు నేడు ప్రకటించింది. రాబోయే మూడు సంవత్సరాలలో సైబర్ బీమా పోర్ట్‌ఫోలియో తమ మొత్తం ఫైనాన్షియల్ ప్రీమియంలో దాదాపు 25శాతం వాటాను అందిస్తుందని టాటా ఏఐజీ ఆశిస్తోంది. ఈ ప్రాంతంలో 2 రెట్ల వ్యాపార వృద్ధిని సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్, వైజాగ్, విజయవాడలోని ఐటీ పారిశ్రామిక క్లస్టర్లలో పెరుగుతున్న సైబర్ సంసిద్ధత ఈ ధోరణికి మరింత మద్దతు ఇస్తోంది.పరిశ్రమ నివేదికలు గణాంకాల ప్రకారం, సైబర్ నేరాలలో ఆంధ్రప్రదేశ్. తెలంగాణ కలిపి భారతదేశంలో రెండవ స్థానంలో ఉన్నాయి. గత 2024లో రెండు రాష్ట్రాలు 6.2 మిలియన్లకు పైగా మాల్వేర్ గుర్తింపులు, 17,500 రాన్సమ్‌వేర్ సంఘటనలను చవి చూశాయి, డేటా ఉల్లంఘన సగటు ఖర్చు రూ. 19.5 కోట్లకు చేరుకుంది.

శ్రీ వాహిని ప్రభంజనం

విశాలాంధ్ర-తిరువూరు: శ్రీ వాహిని ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో మిస్తూబ(చెన్నై) సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో మొత్తం 65 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ శాఖల ఫైనల్ ఇయర్ (2026 బ్యాచ్) విద్యార్థులు,మెకానికల్, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ శాఖల ఫైనల్ ఇయర్ 15 విద్యార్థులు (2026) ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. విద్యార్థులు రాత పరీక్ష, సాంకేతిక మరియు హెచ్ఆర్ ఇంటర్వ్యూల లో తమ ప్రతిభను చాటుకొని,సంస్థలో గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ ట్రైనీలుగా ఎంపిక అయ్యారు అని ఈ డ్రైవ్‌ను సమన్వయం చేసిన ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు శ్రీ షేక్ షరీఫ్ గారు మరియు శ్రీ ఎం. హెచ్. సత్య ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్. రంగా నాగేంద్ర బాబు,సెక్రటరీ ఉటుకూరు సుబ్రహ్మణ్యం, కరస్పాండెంట్ పొట్రు నాగేశ్వరరావు, ఏ.ఓ %ద% ట్రెజరర్ ముత్యాల కిషోర్ బాబు,ఎంపికైన విద్యార్థులను అభినందించి,వారి భవిష్యత్తు కార్యక్రమాలకు శుభాకాంక్షలు తెలిపారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్

విశాలాంధ్ర-చల్లపల్లి : దాత సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ సూచించారు. వక్కలగడ్డ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ మండవ శేషగిరిరావు గ్రామానికి చెందిన ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ శివ పార్వతి ఓగిరాలకి లాప్‌టాప్ ప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. గుంటూరులో శిక్షణ నిమిత్తం రూ.30 వేలు, హాస్టల్ ఫీజు నిమిత్తం నెలకు రూ. 4300 చొప్పున చెల్లించడానికి మండల శేషగిరిరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, అడ్డాడ ప్రసాద్, హనుమానుల రాణి కుమారి, మల్లు పెద్ది రత్నకుమారి, నక్క శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తు పెట్టుకుంటుంది

విశాలాంధ్ర-కంచికచర్ల: టీడీపీ విజయం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించి వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పార్టీ బలాన్ని మరింత పెంపొందించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గురువారం కంచికచర్ల మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల, గ్రామ పార్టీ, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్ల ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ టీడీపీ రాజకీయ పార్టీ మాత్రమే కాదని, తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన చరిత్ర అని పేర్కొన్నారు. తెలుగు వారి స్వాభిమానాన్ని ఢిల్లీకి చాటి చెప్పిన మహానీయుడు, పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు సేవలను మరువలేని వన్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు, స్కీమ్ ప్రెసిడెంట్లు, మండల పార్టీ నేతలు,నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ప్రేమించి పెళ్లి చేసుకుని... అనుమానంతో కత్తిదూసి !

భార్యను హత్య చేసిన భర్త

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడలో దారుణ చోటుచేసుకుంది. భార్యను భర్తే పట్టపగలు నడిరోడ్డుపై దారుణంగా గొంతు కోసి హత్య చేశాడు. ఈ ఘటన విజయవాడ సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. కృష్ణాజిల్లా నూజివీడుకు చెందిన మట్టకోయ్య సరస్వతి(30) విజయవాడకు చెందిన విజయ్ మూడేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఏడాదిన్నర బాబు ఉన్నాడు. సరస్వతీ విజయవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పని చేస్తుంది. విజయ్ భవానీపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా చేస్తున్నాడు. కొంత కాలంగా ఇద్దరికి మధ్య మనస్పర్థలు కావడంతో కుమారుడిని తీసుకుని సరస్వతి విడిగా ఉంటుంది. అనుమానం పెంచుకున్న భర్త ఆస్పత్రికి వద్దకు వెళ్లి నడిరోడ్డుపై భార్యను కత్తితో పొడిచి హత్య చేశాడు. వైద్యం కోసం ఆస్పత్రికి వెంటనే తరలించారు. మార్గ మధ్యంలో సరస్వతి మృతి చెందింది. స్థానికులు అప్పేందుకు ప్రయత్నం చేసిన వారి పైకి కూడా కత్తిదూసే ప్రయత్నం చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

Y.V.RAO SIDDHARTHA COLLEGE OF EDUCATION

KANURU, VIJAYAWADA - 07, Ph : 0866-2583313, 8074468544

(Affiliated to Krishna University and recognised by NCTE, SRC, Bengaluru & Accredited with NAAC 'B' Grade)

(Sponsored by : Siddhartha Academy of General & Technical Education, Vijayawada-520010)

ADMISSION NOTIFICATION

Spot and 'B' CATEGORY SEATS in B.Ed. COURSE (NON-MINORITY)

Applications are invited from eligible candidates for admission into B.Ed. Course (Regular) under 'Spot' Left over seats under Category-A (Convenor Quota) and under Category-B (Management Quota) for the academic year 2025-2026 in Mathematics, Biological Sciences, Social Sciences, Physical Sciences and English Methodologies.

Application forms can be obtained from the office of the Principal between 10:00 AM to 4:00 PM on all working days from 14-11-2025 to 15-11-2025. All filled-in-application forms shall reach the office of the principal by Post / person on or before 4:30 PM on 15-11-2025.

Vijayawada, Dt. 13-11-2025. Sd/- SECRETARY & CORRESPONDENT

వయోవృద్ధుల సంక్షేమ చట్ట స్ఫూర్తి ట్రైబ్యునళ్ల ఉత్తర్వుల్లో ఉట్టిపడాలి

విశాలాంధ్ర -విజయవాడ: పెద్దరికం ఎన్నటికీ చిన్నబోకూడదని.. వయోవృద్ధులకు మనం ఈ రోజు ప్రేమ ఆప్యాయతలను పంచితే భవిష్యత్తులో మన పిల్లల నుంచి కూడా అవే ఆత్మీయతానురాగాలను పొందుతామని, వయోవృద్ధుల సంక్షేమ చట్ట స్ఫూర్తి ట్రైబ్యునళ్ల ఉత్తర్వుల్లో ఉట్టిపడాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి వయోవృద్ధుల సంక్షేమ కమిటీ సమావేశం జరిగింది. విజయవాడ, తిరువూరు, నందిగామ రెవెన్యూ డివిజన్లతో పాటు అప్పీలేట్ ట్రైబ్యునల్‌కు వచ్చిన క్లెయిమ్‌ల పరిష్కారంతో పాటు వయోవృద్ధుల క్షేమం, సంక్షేమానికి సంబంధించి భవిష్యత్తు కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. మొత్తం 433 క్లెయిమ్‌లకుగాను ఇప్పటికే 395 క్లెయిమ్‌ల పరిష్కారం జరగ్గా.. మిగిలిన క్లెయిమ్‌ల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చించారు. ఈ సమావేశంలో డీసీపీ కేజీవీ సరిత, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్స్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ వి.కామరాజు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఉమ్మడి కృష్ణా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వరరావు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ల సభ్యులు ఎన్.కామేశ్వరి, పాల్గొన్నారు.

కొనసాగుతున్న అనధికార నిర్మాణాల తొలగింపు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ విభాగం నుంచి అనుమతులు తీసుకోకుండా నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిర్మిస్తున్న అనధికార భవన నిర్మాణాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతున్నట్లు వీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్ తెలిపారు. స్థానిక పాయకాపురంలోని శాంతి నగర్, అరుండల్పేటలో అంబేద్కర్ భవన్ ప్రాంతంలో, గుణదల, కృష్ణలంకలోని అనధికార భవన నిర్మాణాలను గురువారం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా చీఫ్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న అనధికార భవన నిర్మాణాలను సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారని, ప్లాన్ లేకుండా నిర్మించిన అనధికారిక భవన నిర్మాణాలను తొలిగిస్తున్నారని తెలిపారు. నగరంలోని భవన నిర్మాణ దారులు, బిల్డర్లు, భవన నిర్మాణాలకు, రెన్యోవేషన్స్‌కు ఖచ్చితంగా నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి అనుమతులు తీసుకోవాలని లేని పక్షంలో అనధికారిక భవన నిర్మాణాలను తొలిగించటం జరుగుతుందని హెచ్చరించారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS VIJAYAWADA

ACP/ Dispute No. 107 of 2025

BETWEEN:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Branch at Vijayawada, Rep. by its Foreman/Manager Alavala Kananka Rao, Son of Anjaneyulu.
... DISPUTANT

And

Koneru Dinesh Kumar and others
... OPPONENTS

To
1. Mr. Koneru Dinesh Kumar
S/o. K Satyanarayana,
Doctor, C/o. Suraksha Nursing Home, Opp. Panchayati Office, Main Road, Dharmajigudem, Village, Lingapalem Mandal, Eluru District.
2. Mrs. Koneru Padmaja,
W/o. Satyanarayana,
R/o. D. No. 3-22, Dharmajigudem Village, Lingayapalem Mandal, Eluru District.
... Opponents No. 1 and 2)

Please take notice that the above claim petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to both of you and posted the case to **28-11-2025** for your appearance. So you are here by requested to appear before Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on **28-11-2025 at 11-00 A.M** in person, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble District Registrar)

Date of Adjournment: 28-11-2025

A.Prasoon Kumar, Advocate,
25-104, F2, Sri Chakra Apartments
Yanamalakuduru, Vijayawada-7

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS VIJAYAWADA

ACP/ Dispute No. 36 of 2025

BETWEEN:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Branch at Vijayawada, Rep. by its Foreman/Manager Alavala Kananka Rao, Son of Anjaneyulu.
... DISPUTANT

And

Kandi Venkata Lakshmi and others
... OPPONENTS

To
1. Gajjela Rami Reddy,
S/o. G. Mahananda Reddy,
Resident of D.No. 76-14-147/A, Indira Priya Darsini Colony, Bhavanipuram, Vijayawada-520012.
2. Barre Kiran, S/o. B.Nagabhushanam,
Resident of D.No.32-42-34, Gulab Mohiddin Nagar, Machavaram, Vijayawada-520004.
... Opponents No. 3 and 5)

Please take notice that the above claim petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to both of you and posted the case to **28-11-2025** for your appearance. So you are here by requested to appear before Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Patamata, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on **28-11-2025 at 11-00 A.M** in person, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble District Registrar)

Date of Adjournment: 28-11-2025

A.Prasoon Kumar, Advocate,
25-104, F2, Sri Chakra Apartments
Yanamalakuduru, Vijayawada-7

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS VIJAYAWADA

ACP/ Dispute No. 37 of 2025

BETWEEN:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Branch at Vijayawada, Rep. by its Foreman/Manager Alavala Kananka Rao, Son of Anjaneyulu.
... DISPUTANT

And

Kandi Venkata Lakshmi and others
... OPPONENTS

To
1. Gajjela Rami Reddy,
S/o. G. Mahananda Reddy,
Resident of D.No. 76-14-147/A, Indira Priya Darsini Colony, Bhavanipuram, Vijayawada-520012.
... Opponents No. 3)

Please take notice that the above claim petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to both of you and posted the case to **28-11-2025** for your appearance. So you are here by requested to appear before Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on **28-11-2025 at 11-00 A.M** in person, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble District Registrar)

Date of Adjournment: 28-11-2025

A.Prasoon Kumar, Advocate,
25-104, F2, Sri Chakra Apartments
Yanamalakuduru, Vijayawada-7

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS VIJAYAWADA

ACP/ Dispute No. 171 of 2024

BETWEEN:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Branch at Vijayawada, Rep. by its Foreman/Manager Alavala Kananka Rao, Son of Anjaneyulu.
... DISPUTANT

And

B.Hema Sundari and others
... OPPONENTS

To
1. Dasari Srinivasu, S/o Nageswara Rao,
Resident of D.No. 61- 5-4/2, Kotari Street, Geetha Nagar, Krishna Lanka, Vijayawada-13.
2. Dharavath Thukaram, S/o. D. Shanka,
Resident of D.No. 48- 10-9, Main Road, Kanaka Durga Nagar, Sri Ramachandra Nagar, Vijayawada.
3. Chennakesavula Sai Satya Pujitha,
W/o. Nagarajupalli Chenchu Prasad,
R/o. D.No.9-120/1, Near Society, Inkollu, Prakasam District.
Opponents No. 3, 5 and 6)

Please take notice that the above claim petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to both of you and posted the case to **28-11-2025** for your appearance. So you are here by requested to appear before Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on **28-11-2025 at 11-00 A.M** in person, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble District Registrar)

Date of Adjournment: 28-11-2025

A.Prasoon Kumar, Advocate,
25-104, F2, Sri Chakra Apartments
Yanamalakuduru, Vijayawada-7

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS VIJAYAWADA

ACP/ Dispute No. 33 of 2025

BETWEEN:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Branch at Vijayawada, Rep. by its Foreman/Manager Alavala Kananka Rao, Son of Anjaneyulu.
... DISPUTANT

And

Shaik Samivulla and others
... OPPONENTS

To
1. Koduru Pandu Ranga Rao,
S/o. K Veera Brahman,
Associate Consultant, Tata Consultancy Service Ltd., ITPL Main Road, Pattandur, Agrahara, Kodugodi, White Field, Bangalore, Karnataka State-560093.
2. Salagala Kutumba Rao,
S/o. S.Koteswara Rao, Working as Process Server, Office of Junior Civil judge at Mylavaram, NTR District-521230.
3. Akkisetty Siva Prasada Rao,
S/o. A. Venkata Rao,
Resident of D.No. 10-19-6/1, Brahmin Street, Mallikharjunapeta, Vijayawada-520001.
--- (Opponents No. 4 to 6)

Please take notice that the above claim petition had filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to both of you and posted the case to **28-11-2025** for your appearance. So you are here by requested to appear before Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on **28-11-2025 at 11-00 A.M** in person, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble District Registrar)

Date of Adjournment: 28-11-2025

A.Prasoon Kumar, Advocate,
25-104, F2, Sri Chakra Apartments
Yanamalakuduru, Vijayawada-7

ఆధునిక సాంకేతికతతో సుపరిపాలన : చంద్రశేఖర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధునిక సాంకేతికతతో సుపరిపాలన నిర్వహిస్తూ ప్రజలకు పలు సేవలు అందిస్తున్నట్లు నగరపాలక సంస్థ అని ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో గురువారం ఉత్తరాఖండ్ ముస్సోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అడ్మినిస్ట్రేషన్ లో శిక్షణ పొందుతున్న 20 మంది ఆల్ ఇండియా సర్వీసెస్ శిక్షణా ఆఫీసర్లకు ఆయన వీఎంసీ పనితీరు వివరించారు. ఈ సమావేశంలో ఆయన శిక్షణ ఆఫీసర్లకు నగరపాలక సంస్థ భౌగోళిక విషయాలు, వీఎంసీలో ఎన్ని విభాగాలు ఉన్నాయి వాటి పనితీరు వివరించారు. ప్రతి విభాగం శాఖాధిపతి తమ తమ విభాగంలో వారు చేస్తున్న పనులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను వివరించారు. ఆధునిక సాంకేతికతతో నగరపాలక సంస్థ నిర్వహిస్తోన్న పనితీరు, ఉపయోగించే డ్రోన్ల విధానం వారికి వివరించారు. అనంతరం వారు హెచ్‌బి కాలనీలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను సందర్శించి అక్కడ డాక్టర్లు నిర్వహిస్తున్న విధులు ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. గవర్నర్‌పేటలోని సివిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి, అక్కడున్న ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడి స్కూల్‌లో ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించే విద్యాబోధన విధానం గురించి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ ఏ.రవీంద్రరావు, సీఎంవోహెచ్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, ఇంచార్జ్ సీఈ పి.సత్యకుమారి, అమృత్ జేడీ డాక్టర్ లత, యుసిడి పివో వెంకటనారాయణ, ఇంచార్జ్ సెక్రటరీ కె.ప్రభుదాస్, హార్టికల్చర్ డీడీ చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీధర్, డీఎఫ్ఓ మాల్యాద్రి పాల్గొన్నారు.

రహదారి సమస్యకు మోక్షం కలిగింది

విశాలాంధ్ర-పమిడిముక్కల: దశాబ్దాల కాలంగా కూడేరు శివారు నమ్మితాలకుంట కి రహదారి లేక ప్రజలు నానా అగచాట్లు పడుతున్నా ఏ నాయకుడు పట్టించుకున్న పాపాన పోలేదని నేడు ఎమ్మెల్యే వర్ల కుమార రాజా కృషితో సమస్య తీరింది. మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నమ్మితాలకుంటకి పక్కా రహదారి ఏర్పడింది.అలీనఖీపాలెం నుంచి నమ్మితాలకుంట జడ్పీ రహదారి అధ్వాన్నంగా ఉండటంతో గత ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం వచ్చినతరువాత సమస్యను ఎమ్మెల్యే వర్ల దృష్టికి తీసుకెళ్లగా రెండు కిలోమీటర్ల దూరం రూ.15 లక్షలతో పక్కాగా అభివృద్ధి పరచారని శ్రీనివాస రావు తెలిపారు.

దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-గుడివాడ : ఒంగోలు జిల్లా చీమకుర్తి మండలంలోని బండ్ల మూడి గ్రామానికి చెందిన దళితులపై దాడి చేసిన అగ్రకుల అహంకారులను వెంటనే అరెస్టు చేయాలని ఎపిఎంఆ ర్పిఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక గుడ్‌మెన్‌పేటలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ ఆధ్వర్యంలో నిరసన చెప్పాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు జిల్లా చీమకుర్తి మండలం బండ్లమూడి దళిత గ్రామంపై అగ్రవర్ణాలు చేసిన దాడిలో గాయపడిన బాధితులను పరామర్శించడానికి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ వెళ్లడం జరిగిందన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కొడమల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

స్వామిత్వ గ్రామసభలు ప్రారంభం

విశాలాంధ్ర, విస్సన్నపేట : మండలంలో గురువారం నుంచి స్వామిత్వ సర్వే గ్రామసభలు ప్రారంభించినట్లు ఎంపీడీవో సిహెచ్.చిన్నరాట్నాలు తెలిపారు. 13,14 తేదీల్లో కొర్లమండ, తాతకుంట్ల పంచాయతీల్లో ఈ సభలు జరుగుతాయన్నారు. 18,19 తేదీల్లో తెల్లదేవరపల్లి, కలగర గ్రామాల్లో, 20,21 తేదీల్లో కొండపర్వ గ్రామంలో సభలు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర -పమిడిముక్కల: మండలంలోని అన్ని శాఖా గ్రంథాలయాల్లో ఈ నెల 14 నుంచి 20వ తేది వరకు 58వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు అయా గ్రంథాలయ పాలకులు తెలిపారు.ఈ వారోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించుట విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించి బహుమతులను అందజేస్తామని పమిడిముక్కల అగినపర్రు మేడూరు కపిలేశ్వరపురం పెనుమత్స గ్రంథాలయ పాలకులు తెలిపారు.

పెదపూడిలో శ్రీనివాస కళ్యాణం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలం పెదపూడిలో గురువారం నిర్వహించిన శ్రీనివాస కళ్యాణం వేడుకలు పలువురిభక్తిలోకానికి తీసుకెళ్లాయి. ఆ గ్రామానికి చెందినకాజచిన వెంకటేశ్వరరావు, ఝాన్సీ లక్ష్మీ దంపతులు నిర్వహించిన శ్రీ శ్రీనివాస కళ్యాణం వేడుకను ప్రముఖ భక్తి భజన కీర్తన సమాజమైన తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం గాంధీనగర్ లోని శ్రీ శ్రీనివాస కళ్యాణం సమాజం గురువు ఆచంట చిన్నశేషారావులక్ష్మి కుమారి దంపతులు శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ సందర్భంగా 27 మంది మహిళా భజన కీర్తనాపరులుఆలపించిన శ్రీనివాస భక్తి రంజని కార్యక్రమం పలువురిని భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. ఈ కళ్యాణ వేడుకలు తిలకించడానికి కూచిపూడి, పెదపూడి, మొవ్వ, నరసం పాలెం గ్రామాల నుంచి కాకుండా మండలంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చారు.

క్షేత్రయ్య ప్రభుత్వ కళాశాలకు మొక్కలు బహుకరణ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వక్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలనుంచి పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీపైవెళ్లినలైబ్రేరియన్ వంగాసర్వారెడ్డి మొవ్వ కాలేజీ మీద మక్కువతో10వేల రూపాయల విలువచేసే గ్రీనరీ మొక్కలను బహుకరించారు. కళాశాలలో మొక్కలు ఏర్పాటుకు సహకరించిన సర్వారెడ్డికి ప్రిన్సిపాల్ డి సత్యనారాయణ, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు భద్రతపై అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ: విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు హోండా మోటార్‌సైకిల్ , స్కూటర్ ఇండియా, దాని కిడ్స్ కార్నివాల్ కార్యకలాపాల్లో భాగంగా రోడ్డు భద్రతా పై అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా విజయవాడ సేఫ్టీ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ సెంటర్‌లో రేవేంద్రపాడులోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఈ కార్యక్రమం నిర్వహించారు.

న్యూమోనియా సర్వే

విశాలాంధ్ర, కూచిపూడి : 2026వ సంవత్సరం ఫిబ్రవరి 28వతారీకు వరకు వైద్యశాఖ ఆధ్వర్యంలోజరిగే న్యూమోనియా నివారణ దినోత్సవం వేడుకలలో భాగంగా సందర్భంగా గురువారం నిడుమోలు పి.హెచ్.సి. పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమం కల్పించారు. ఆ పీ.హెచ్.సి. వైద్యాధికారి డాక్టర్ కే విజయ్ కుమార్ అంగన్వాడి కేంద్రంలోని ఐదు సంవత్సరాలలోపు ప్రీస్కూల్ పిల్లలను పరిశీలించారు. న్యూమోనియాను పి.వి.సి మూడుడోసులలో నివారణ చేపట్టవచ్చునని వెల్లడించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త మల్లేశ్వరి, పీహెచ్ఎన్ సుజాతహెల్త్ సూపర్వైజర్ ఈ. విజయ్ కుమార్, ఎం పి హెచ్ ఈ ఓ వి శివప్రసాద్, హెల్త్ ఇన్స్పెక్టర్ కె వి ఎస్ శంకర్, ఏఎన్ఎం పి.వి. నాగమణి ఆశా వర్కర్లు పాల్గొన్నారు

కష్టపడే వారికి గుర్తింపు: ఎమ్మెల్యే వర్ల

విశాలాంధ్ర-పెదపారుపూడి : పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా శుక్రవారం అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పామర్రు మార్కెట్ యార్డులో ఐదు మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ 2024 అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి పార్టీ విజయానికి కృషి చేసిన గ్రామ మండల నాయకులు కార్యకర్తలకు పదవుల పంపిణీ చేసిన సందర్భంగా ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించామన్నారు. ఐదు మండలాల, గ్రామాల టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : ఈనెల 14వ తేదీ నుండి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం, బాలల దినోత్సవం సందర్భంగా ప్రారంభమై 19న ఇందిరాగాంధీ జయంతి, మహిళా దినోత్సవం వరకు ప్రతిరోజు విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన వకృత్వం తదితర ఆటల పోటీలు నిర్వహించి 20వ తేదీ న బహుమతుల ప్రధానంతో ముగుస్తాయని యలమర్రు గ్రంథాలయ అధికారిణి జె. విజయలక్ష్మి శుక్రవారం అన్నారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-ఘంటసాల : కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో శాఖా గ్రంథాలయం కొడాలి ఘంటసాల నందు 48వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములను ది:14 నుండి ది:20 వరకు నిర్వహిస్తారని యం.సుబ్బారావు, యం.శరత్ కుమార్ తెలిపారు.

అక్రమ లేఔట్‌లు, కామన్ సైట్లపై డిపిఓ ఆగ్రహం

విశాలాంధ్ర,ఉయ్యూరు : అక్రమ లేఔట్ లు, కామన్ సైట్ల అమ్మకాలపై జిల్లా పంచాయతీ అధికారి ఫైర్ అయ్యారు. మండలంలోని గండిగుంట గ్రామంలో అక్రమ లేఅవుట్ యాజమాన్యాలు చివరకు కామన్ సైట్లను సైతం అన్యాక్రాంతం చేయడంపై సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ 15 సంవత్సరాలుగా నిరంతరం పోరాడుతున్నారు ఈ క్రమంలో కృష్ణాజిల్లా తో పాటు లోకాయుక్త న్యాయస్థానాన్ని ఇటీవల ఆశ్రయించారు. దీంతో జిల్లా పంచాయతీ అధికారి అరుణ గురువారం గండిగుంట గ్రామంలోని పలు లేఔట్లను అన్యాక్రాంతమైన కామన్ సైట్లను నిశితంగా పరిశీలించారు. గ్రామ పరిధిలో కార్పొరేట్ పీపుల్ సంస్థ ఏర్పాటుచేసిన లేఔట్తో పాటు రోటరీ హాస్పిటల్ పక్కన ఉన్న లేఔట్ లోని ఆక్రమణ గురైన కామన్ సైట్లను ఆమె పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రజాప్రయోజనార్థం లేఔట్ లో కేటాయించిన పది శాతం ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారం రోజుల్లో మొత్తం లేఔట్లలో కామన్ సైట్లను గుర్తించి అన్యాక్రాంతం చేసిన వారిపై ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామన్నారు. ప్రభుత్వ స్థలాలను ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకోవడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత 20 సంవత్సరాల కాలంలో గండిగుంట గ్రామంలో ఏదేచ్ఛగా ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటుచేసిన అక్రమ లేఔట్ ల పై ప్రభుత్వ నియమ నిబంధనలను అమలు చేస్తామన్నారు. గడచిన కాలంలో ఏర్పాటుచేసిన అక్రమ లేఔట్ ల పై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి కామన్ సైట్లను ప్రభుత్వ ఆధీనంలోకి తెస్తామన్నారు. లేవుట్ల సక్రమ నిర్వహణలో పంచాయతీ అధికార యంత్రాంగం అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ఎం గండిగుంట గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన తొమ్మిది వెంచర్లపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆ మేరకు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని జిల్లా పంచాయతీ అధికారి అరుణ స్పష్టం చేశారు. అనుమతుల్లేని లే అవుట్ లలో ప్లాట్లకు ఉంటే ఇళ్ల నిర్మాణం చేసుకోవటం కష్టతరమన్నారు దేనికి తోడు త్రాగునీరు విద్యుత్తు రహదారులు డ్రైనేజీలు సౌకర్యాలు ఉండవని, దీంతో వినియోగదారులు ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు. దీనిని గుర్తించి అనుమతులు ఉన్న వెంచర్లకే వినియోగదారులు ప్రాధాన్యత నిస్తే ఇబ్బందులు పడవలసిన దుస్థితి రాదని వివరించారు. గండిగుంటలో నెలకొన్న కామన్ సైట్ వివాదాన్ని త్వరితగతిన పరిష్కరించి అన్యాక్రాంతమైన భూమిని ప్రజాప్రయోజనార్థం పంచాయతీ చట్టపరంగా స్వాధీనం చేసుకుంటుందని మీడియా ఎదుట స్పష్టం చేశారు. లేఔట్ల పరిశీలనలో ఉయ్యూరు డిప్యూటీ ఎంపీడీవో ఏఎస్ఆర్ కోటేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి, కుమార్ రావు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఉద్యాన పంట సాగుతో రైతు ఆర్థిక ప్రగతి
- సామూహిక ఎలుకల నిర్మూలన చేపట్టి పంటలను కాపాడుకోండి
- ప్రతి ఇంటిపై సోలారర్ పెట్టండి
- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్రంలో రైతు సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. శావల్యాపురం మండలం బొందిలపాలెం గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ నిర్వహించిన సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై రైతులకు ఉచితంగా ఎలుకల నిర్మూలన మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామూహిక ఎలుకల నివారణ చేపట్టి పంటలను కాపాడుకోవాలని కోరారు. రైతులకు పంట రుణాలు, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు సకాలంలో అందిస్తూ రైతు సంక్షేమ లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని అన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రైతులను గాలికి వదిలేసారని, ఎన్డీఏ పాలనలో రైతులు ఆర్థిక ప్రగతి సాధించేందుకు 90శాతం రాయితీపై డ్రిప్ ఇరిగేషన్, మైక్రో న్యూట్రిట్లు, వ్యవసాయ పరికరాలు అందించడమే కాక, ఆధునిక వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతు అధిక దిగుబడి ఆదాయం పెంచే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతులు వరి పంట తో పాటు, సాగునీరు పుష్కలంగా ఉన్న మెరక ప్రాంతాల్లో ఉద్యాన పంటలైన పండ్లు కూరగాయలు సాగు చేసి అధిక ఆదాయంతో ఆర్థిక ప్రగతి సాధించాలని కోరారు. వినుకొండ నియోజకవర్గంలో ఈ ఏడాది 25 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేసేందుకు రైతులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖల అధికారులు పంట సాగులో మెలకువలు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని కోరారు. ప్రతి ఇంటిపై (సూర్య ఘర్) సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. సోలార్ వలన ప్రతి ఒక్కరికి విద్యుత్ ఖర్చు ఆదావుతుందని, పర్యావరణానికి మేలు జరుగుతుందని, విద్యుత్తు గ్రిడ్డుకు అమ్మడం ద్వారా డబ్బు సంపాదించవచ్చని ఆయన తెలిపారు. సోలార్ ప్యానల్ ప్రతి ఇంటిపై ఏర్పాటు చేసుకునేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సౌకర్యం కల్పించిందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల నాయకులతో పాటు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు అందెశ్రీ

విశాలాంధ్ర-పొన్నూరు : పల్లెపునును ప్రకృతి అత్మను మనిషి స్థితిగతిని అక్షరాలుగా పేర్చి కవిత్వం మలిచిన సెల్ఫీ అందెశ్రీ అని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభకు బాంబే బాబు అధ్యక్షత వహించగా ఆరేటి మాట్లాడుతూ అందెశ్రీలో కవిత్వ పటిమను గుర్తించిన సినీ దర్శకుడు ఎలమంచిలి శేఖర్ రూపొందించిన గంగ సినిమాలోని పాటలతో తెలుగు చిత్ర పరిశ్రమకు ఆయన పూర్తిగా పరిచయం అవడం జరిగింది. మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అనేటువంటి పాటలు మనిషిలో స్వార్థాన్ని బయటపెట్టి నిస్వార్థంగా మెలగాలని దేవుళ్ళ పెడుతూ అక్రమార్జన చేయకూడదని మంచి సందేశం ఇవ్వడం ద్వారా నంది అవార్డుతో పాటు రాష్ట్రపతి అవార్డును పొందగలిగారని అన్నారు. అనేక సినిమాలలో ఆయన పాటలు వెండితెర మీద అనేక మంది నటుల ద్వారా శాశ్వతంగా ప్రజల మనసులు నిలబడిపోయాయని అన్నారు. అందెశ్రీ పాటలను ప్రజానాట్య మండలి కళాకారులకు అందడం జరిగిందని, ప్రజల మధ్య రాష్ట్ర మహాసభలలో ప్రజానాట్యమండలి నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవాలలో ఆయన పాల్గొనడం జరిగిందని ఆరేటి అన్నారు. కార్యక్రమంలో రాజు, రాఘవ, నరసింహారావు భాషిద్, పాల్గొన్నారు.

ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీలో 'బ్రెయిన్' లేబొరేటరీ

విశాలాంధ్ర-మంగళగిరి : ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ప్రతిష్టాత్మక బయో మెడికల్ రీసెర్చ్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(బ్రెయిన్) నెట్‌వర్క్ లేబొరేటరీని ఏర్పాటు చేశారు. రూ.1.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్‌ను ఈ నెల 14న ఐసీఎంఆర్-నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ(చెన్నై) డైరెక్టర్ ప్రొఫెసర్ మనోజ్ ముర్హేకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. కాగా ఐసీఎంఆర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ గణేష్ కుమార్ గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. యూనివర్సిటీలోని జెసీ బోస్ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన ఈ బ్రెయిన్ ల్యాబ్‌లో మూడు యూనిట్లు ఉన్నాయి. మొదటిది బయోమెకానిక్స్ యూనిట్ కాగా, రెండు, మూడు యూనిట్లుగా బయో సిగ్నల్స్, కంప్యూటింగ్ యూనిట్లను ఏర్పాటు చేశారు. బయోమెకానిక్స్ యూనిట్‌ను గెయిట్ ల్యాబ్‌గానూ పిలుస్తున్నారు. దేశవ్యాప్తంగా గెయిట్ ల్యాబ్‌కు విశేషమైన ప్రాధాన్యత ఉంది. పార్కిన్సన్ వ్యాధి, ఆర్థో ఆర్థరైటిస్, కార్డియో వాస్క్యులర్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి కీలక రోగాలతో, సమస్యలతో బాధపడే రోగులకు ఇక్కడ ఆయా వ్యాధి లక్షణాలను గుర్తించడం జరుగుతుంది. అంతేకాకుండా క్రీడాకారుల శరీరంలో కనిపించే మార్పులు, కండరాల కదలికలు, మెదడులో వచ్చే తరంగాలు వంటి కీలక లక్షణాలను కూడా ముందుగానే గుర్తించడం జరుగుతుంది. ఇందుకోసం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగిస్తారు. ఈ విధంగా లక్షణాలను గుర్తించిన తరువాత వాటికి అడ్వాన్స్ టెక్నాలజీని జోడించి నూతన పరిశోధనలు చేయనున్నారు. ఇందుకోసం మంగళగిరి ఎయిమ్స్, సిబార్ డెంటల్ కాలేజీ, ఐజీ కార్(కల్యాకం)లతో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది. అంతేకాకుండా ఈ బయోమెకానిక్స్ ల్యాబ్ పరీక్షలు, విశ్లేషణల ద్వారా వ్యక్తులు భద్రతకు అవసరమైన జాగ్రత్తలు కూడా తీసుకునే ఏర్పాటు ఉందని బ్రెయిన్ ల్యాబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కేపీ సునీత పేర్కొన్నారు. రెండో యూనిట్‌గా పేర్కొంటున్న బయోసిగ్నల్స్ యూనిట్‌లో ఈసీజీ, ఈఈజీ, పీసీజీ వంటి మెడికల్ పరీక్షలను ఏర్పాటు చేశారు. ఇక్కడ బ్రెయిన్‌లో వచ్చే మార్పులు, కండరాల పనితీరు, గుండె సంబంధ కదలికలు, రక్తం సరఫరా, స్కిన్ టెంపరేచర్‌ను గుర్తించడం వంటి కీలక పరీక్షలు అందుబాటులోకి రానున్నాయి. ఇకపోతే మూడోది కంప్యూటింగ్ యూనిట్-ఇక్కడ కీలకమైన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి ఫలితాలను నమోదు చేసుకునే సౌలభ్యం ఉంది. ఈ తరహా లేబొరేటరీని రాష్ట్రంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి యూనివర్సిటీ ఎస్ఆర్ఎం కావడం విశేషం. గురువారం సాయంత్రం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్ లేబొరేటరీ ఏర్పాటు పనులను పరిశీలించారు. కోఆర్డినేటర్ డాక్టర్ సునీతకు పలు సూచనలు చేశారు.

జవహర్‌లాల్ నెహ్రూపై విమర్శలు చేయడం తగదు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారత్ సమగ్రాభివృద్ధికి పునాదులు వేసిన నవభారత నిర్మాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూపై విమర్శలు చేయడం తగదని, సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలను గౌరవించే ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలు సోషల్ మీడియాలో నెహ్రూ వ్యక్తిగత హననానికి పాల్పడటం దురదృష్టకరమని రాజ్యసభ మాజీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ డాక్టర్ ఎన్.తులసీరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.తులసీరెడ్డి మాట్లాడుతూ నెహ్రూ మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి చేసి, పంచవర్ష ప్రణాళికలను అమలు చేసి అతి పేదరికంలో ఉన్న భారత్‌ను ముందుకు నడిపిన మహనీయుడని కొనియాడారు. ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయ రెడ్డి, కొరివి వినయ్ కుమార్, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఒరుగంటి నారాయణరెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఎన్.వేణుగోపాల్, తెలుగు సాహితీవేత్త డాక్టర్ వి.సింగారావు, సీనియర్ జర్నలిస్ట్ చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

నేడే వినుకొండ టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - వినుకొండ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు వినుకొండ నియోజకవర్గంలో నూతనంగా ఎంపికైన పార్టీ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం శుక్రవారం ఉదయం 9:00 గంటలకు వినుకొండ పట్టణంలోని గంగినేని కళ్యాణ మండపంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై నూతన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని పట్టణ, మండల, క్లస్టర్, యూనిట్, విలేజ్, మరియు బూత్ స్థాయి, గ్రామ/వార్డు అధ్యక్షులు, గ్రామ/వార్డు అనుబంధ కమిటీల , మండలా అనుబంధ కమిటీలు , నియోజకవర్గ అనుబంధ కమిటీలు బాధ్యులు ప్రమాణస్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమానికి టీడీపీ కార్యకర్తలు, నాయకులు, మరియు అభిమానులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పసుపు చొక్కా ధరించి హాజరు కావాలని ఎమ్మెల్యే జీవీ పిలుపునిచ్చారు.

నేడే చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలిసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు.

ఆక్రమణల స్థలానికి ఫెన్సింగ్

విశాలాంధ్ర - వినుకొండ : ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగంగా, వినుకొండ మున్సిపల్ అధికారులు స్థానిక క్రిస్టియన్ పాలెం ప్రాంతంలో సంవత్సరాలుగా ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమ ణలపై కఠిన చర్యలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఆక్రమణకు గురైన సర్వే నెంబర్ 390/1 సుమారు 1 ఎకరం 13 సెంట్ల విలువైన స్థలాన్ని అధికారులు గురువారం నాడు స్వాధీనం చేసుకున్నారు. ఆక్రమణలను తొలగించి, మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ఆధ్వ ర్యంలో భూమిని పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. వినుకొండ పట్టణ, రూరల్ సీఐలు ప్రభా కర్, బ్రహ్మయ్యల పర్యవేక్షణలో బందోబస్తు జరిగింది. స్వాధీనం చేసుకున్న స్థలాన్ని భవిష్యత్తులో ప్రజా అవసరాలకు వినియోగించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

సీఐగా బ్రహ్మం బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కె.బ్రహ్మం గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో సిబ్బంది నూతన సీఐకి స్వాగతం పలికారు. ఇటీవల రూరల్ సీఐ వై.శ్రీనివాసరావు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఇప్పటివరకు రాజధాని ప్రాంత ఇంటెలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కె.బ్రహ్మంను ఉన్నతాధికారులు నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ బ్రహ్మం మాట్లాడుతూ ప్రజా భద్రత విషయంలో పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు.

పొన్నూరులో పర్యటించిన జేసీ

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామంలోని పంట పొలాలను గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తావ స్థానిక అధికారులతో కలిసి సందర్శించారు. మామిళ్ళపల్లి గ్రామంలోని ఈ-పంట ఖరీఫ్ 2025 సంవత్సరమునకు సూపర్ వైజరీ చెక్ క్రింద 40 రికార్డులు కేటాయింపబడినవి. వాటిని విజిట్ చేసి ఈ-పంట నమోదు సక్రమంగా చేశారా? లేదా? పరిశీలించారు. గ్రామంలోని రైతులతో ముఖాముఖి మాట్లాడి గత సంవత్సరం ఏ ధరకు రైతులు అమ్ముకున్నది ?, గోతాలు రైస్ మిల్లర్స్ సప్లై చేస్తున్నారా ? ట్రాక్టర్లు లేదా లారీలు ధాన్యం తరలించడానికి ఎన్ని ఉన్నవి, వాటికి జీపిఎస్ పరికరాలు ఏర్పాటు చేస్తున్నారా ? రైతు సేవ కేంద్రాలలో తేమశాతం పరీక్ష చేసే మిషన్లు అన్ని క్యాలిబ్రేషన్ చేయించుకొని రెడీగా పెట్టుకున్నారా ? మొదలగు విషయాలన్నింటిని స్థానిక వ్యవసాయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్ఐ, రామారావు, గ్రామ వ్యవసాయ సహాయకులు మాణిక్యారావు, వీఆర్ఏ పాల్గొన్నారు.

భూసారం పెంపుపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - సత్తెనపల్లి : మండలములోని గుడిపూడి గ్రామంలో పల్నాడు జిల్లా, జిల్లా వనరుల కేంద్రం వారు రైతులకు భూమి ఆరోగ్యం, భూసారం పెంపు పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారియం. అరుణ మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతిలో భూసారాన్ని పెంపొందించుకోవాలంటే పచ్చి రొట్ట పైర్లు, పంట అవశేషాలను కాల్చి వెయ్యకుండా కుళ్ళ బెట్టుకోవాలని తెలిపారు. అలాగే జీవన ఎరువులు వాడకం వలన రసాయన ఎరువుల వాడకం 20 శాతం తగ్గుతుందని వివరించారు. జీవన ఎరువులైన ఫాస్ఫరస్ సాలుబులైజింగ్ బాక్టీరియా, అజోల్లా, వామ్ జీవన ఎరువులు వాడుకొని రసాయనిక ఎరువుల వాడకం తగ్గించుకోవాలని సూచించారు. సత్తెనపల్లి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకుల వారు మాట్లాడుతూ ప్రతి అమ్ముకునే రైతులు మీ గ్రామాలలోని రైతు సేవా కేంద్రం నందు రైతు వివరాలను సియంఏపిపి నందు నమోదు చేయించుకొని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా అమ్ముకొని ప్రభుత్వం వారు అందించే కనీస మద్దతు ధర రూ. 8110. క్వింటాకు పొందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి రవిబాబు పల్నాడు జిల్లా రైతు శిక్షణా కేంద్రం నుండి విచ్చేసిన వ్యవసాయ అధికారిణి ఎం అరుణ సత్తెనపల్లి మండల వ్యవసాయ అధికారి బి సుబ్బారెడ్డి మరియు గుడిపూడి నాయకులు లగడపాటి గజానన , లగడపాటి రామారావు , గద్దె అప్పారావు , రైతులు పాల్గొన్నారు.

చెరువులో పడి యువతి మృతి

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ పట్టణంలోని గాయత్రీ నగర్‌లో ఉన్న చెరువులో ప్రమాదవశాత్తూ మల్లీశ్వరి (20) చెరువులో పడి చికిత్స పొందుతూ మృతి చెందడం స్థానికంగా విషాదం నింపింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం చింతకాయల శివ మేకలను మేపుకునేందుకు చెరువు వద్దకు వెళ్ళాడు కాళ్లకు చేతులకు ఉన్న మట్టిని కడుక్కునే క్రమంలో చెరువులో జారిపడ్డాడు ఈ నేపథ్యంలో పిన్ని వరస ఐన కోట మల్లేశ్వరి బహిర్భూమికి వచ్చి మేకల వద్దకు రావడంతో చెరువులో ఉన్న అక్క కొడుకును చూసి చెరువులో ఉన్న శివను చున్నీ వేసి బయటకు లాగగ మల్లేశ్వరి జారీ ప్రమాదవశాత్తు చెరువులో పడింది. దీంతో ఇద్దరూ మునుగుతూ సహాయం కోసం కేకలు వేశారు.పిల్లల అరుపులు విన్న చెరువు సమీపంలో నివాసం ఉంటున్న స్థానికులు వెంటనే అప్రమత్తమై పట్టణ సీఐ బి. ప్రభాకర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. సీఐ ప్రభాకర్ వెంటనే స్పందించి, మెడికల్ మరియు ఫైర్ సిబ్బందిని సంఘటనా స్థలానికి చేరుకోవాల్సిందిగా అలెర్ట్ చేశారు.మెడికల్ మరియు ఫైర్ సిబ్బంది సహాయంతో బాలుడిని, మల్లీశ్వరిని చెరువులో నుండి బయటకు తీసి తక్షణమే ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మల్లీశ్వరి మృతి చెందగా, బాలుడు క్షేమంగా ఉన్నట్లు సమాచారం. తన ప్రాణాలను పణంగా పెట్టిన మల్లీశ్వరి ధైర్యం స్థానికులను కంటతడి పెట్టించింది.

క్యాంటీన్‌లో నాసిరకం భోజనం, భద్రతా లోపాలపై

కోకోకోలా కార్మికుల ఆవేదన

విశాలాంధ్ర - మంగళగిరి : మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామ పరిధిలోని హిందుస్తాన్ కోకోకోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాంటీన్‌లో వర్కర్లకు నాసిరకం భోజనం అందిస్తున్నారంటూ కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భద్రతా ప్రమాణాల లోపం, పెరిగిన పని భారం కారణంగా పరిస్థితులు దారుణంగా మారాయని వారు ఆరోపించారు. గురువారం కోకోకోల కంపెనీ మెయిన్ గేటు వద్ద కార్మికులు నిరసన చేపట్టి యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు నాగుల శ్రీధర్, గౌరవాధ్యక్షుడు రఘుపతుల రామ్మోహనరావు, ప్రధాన కార్యదర్శి వలివేటి ఆదినారాయణ మాట్లాడుతూ "గత ఆరు నెలల క్రితమే నాసిరకం ఆహారం, భద్రతా లోపాలపై అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు. ప్రతి రోజు అందించే భోజనంలో నాణ్యత లేకపోవడంతో కార్మికులు అనారోగ్యానికి గురవుతున్నారు" అని తెలిపారు. ప్రొడక్టివిటీ మీటింగ్‌లలో కూడా సమస్యను ప్రస్తావించినా యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని వారు విమర్శించారు. "సరైన ఆహారం, శుభ్రమైన వాతావరణం లేకుండా ఎలా పని చేయగలం అని కార్మికులు ప్రశ్నించారు. ప్రారంభంలో 250 మంది ఉన్న ఈ యూనిట్‌లో వాలంటరీ రిటైర్మెంట్ ద్వారా వందమందిని తగ్గించడంతో ప్రస్తుతం 150 మంది ఉద్యోగులపై భారీ పని ఒత్తిడి పడిందని తెలిపారు. ముగ్గురు చేయాల్సిన పనిని ఇద్దరితో చేయించడంతో పాటు అదనపు పనులు మోపుతున్నారని ఆరోపించారు. మేనేజ్‌మెంట్ నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణమైందని కార్మికులు తెలిపారు. ఐటీఐ ఫ్రెషర్లను సరైన శిక్షణ లేకుండానే యంత్రాలపై పని చేయించడంతో పలువురు గాయపడ్డారని, ఒకరికి కాలు కాలిపోవడం, మరొకరికి వేలి నరాలు తెగిన ఘటనలను యాజమాన్యం బయటకు రానివ్వకుండా దాచిపెడుతోందని వారు విమర్శించారు. క్యాంటీన్‌లో శుభ్రతా ప్రమాణాలు పాటించకపోవడం, సెలవుపై ఉన్న సిబ్బందికి బదులు ఫ్రెషర్లను బలవంతంగా పనిలోకి దింపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అనేకసార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా స్పందన రాలేదని, దాంతో నిరసన చేపట్టడం తప్పనిసరైందని తెలిపారు. బ్రిటిష్ పాలన మాదిరిగా మారింది. మానవత్వం లేకుండా ఒత్తిడి పెడుతున్నారు' అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ చర్యలు తీసుకుని క్యాంటీన్‌లో నాణ్యమైన ఆహారం అందించాలి, పని భారం తగ్గించాలి, భద్రతా ప్రమాణాలు కట్టుదిట్టం చేయాలి, గాయపడిన వారికి పరిహారం చెల్లించాలి అని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన

విశాలాంధ్ర- కారంపూడి : పట్టణంలోని ఎస్సీ కాలనీలో రూ. 15 లక్షల నిధులతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు గురువారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి వర్గానికీ సమాన అభివృద్ధి కల్పించేందుకు కట్టుబడి ఉందని, ఎస్సీ కాలనీలలో సదుపాయాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించబడ్డాయని తెలిపారు. కమ్యూనిటీ హాల్ పూర్తి అయితే సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేను స్థానికులు శాలువాతో సత్కరించారు.

HINDU COLLEGE OF EDUCATION
(Non Minority) Hindu College High School Premises
Opp: Sri Venkateswara Vignana Mandiram, Guntur-522003

B.Ed. Admissions Notification for "B" Category seats (Management Quota) and Spot Admissions along with EWS Quota

Applications are invited from Graduates and eligible candidates of Ed.CET–2025 seeking admissions in **Two year B.Ed. Course 2025-27.** Applications can be downloaded from College Website or obtain in person from College office.

Filled in applications along with original certificates and Xerox copies shall be submitted in the College office on or before 15th Nov 2025.

No. of Seats in Management Quota - 12 out of 50 intake

www.hinducollegeedu.org email:hinducollegeofeducation2007@gmail.com
Ph : 0863 – 2221414 Cell : 9985992656,9866534218,9848858907

Date : 14-11-2025
Place : Guntur.
C. VenkataRamaiah
Secretary & Correspondent

RAYAPATI VENKATA RANGA RAO COLLEGE OF EDUCATION
(Non-Minority) J.K.C. College Road, GUNTUR-522006, A.P.

Admission Notification for B.Ed.: Category-B Seats and Spot Admissions

Applications are invited from eligible candidates seeking admission into Two Year B.Ed. Course 2025- 27 under Category-B (Management Quota) and Spot admissions. The candidates with Original certificates and Xerox copies may approach the undersigned. Filled-in applications along with all Original certificates and Xerox copies shall be submitted in the college office on or before 15.11.2025.

No. of seats available : M.Q (Cat-B)-37, Spot-101, EWS-15.
Dates of Spot Admissions : 14-11-2025 & 15-11-2025

Website: www.rvrrced.org E-mail: rvrrce@rediffmail.com Phone No: 0863-2350496

Date: 13.11.2025
Place: Guntur
GADDE MANGAIAH
Secretary & Correspondent

గ్రంథాలయ వారోత్సవాలు జయప్రదం చేయండి: తహశీల్దార్

విశాలాంధ్ర-పెదకాకాని : నేటి నుండి జరుగు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని పెదకాకాని తహశీల్దార్ కృష్ణకాంత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. శాఖా గ్రంథాలయం పెదకాకాని నందు గ్రంథాలయాధికారి నంద్యాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు-2025 నవంబరు 14 నుండి 20 వరకు నిర్వహించబడును. ఈ వారోత్సవాలల్లో భాగంగా ఈ నెల 14న నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ 15న పుస్తక ప్రదర్శన, పుస్తక పఠనం ప్రాముఖ్యత, 16న గ్రంథాలయ ఉద్యమ పితామహులు అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్. రంగనాథన్, పాతూరి నాగభూషణం మొదలైన వారిని స్మరించుకొనుట, 17న కవి సమ్మేళనాలు, సెమినార్లు, 18న విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, గేమ్స్, వివిధ పోటీలు, 19న మహిళా దినోత్సవ, ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు మెహిందీ పోటీలు, 20న గ్రంథాలయం వారోత్సవాల ముగింపు అనంతరం వివిధ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రముఖులచే బహుమతి ప్రదానం చేయబడునన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొని ఈ కార్యక్రమాని జయప్రదం చేయాలని కోరారు. శాఖా గ్రంథాలయం పెదకాకానినకు శిక్షణా ఫౌండేషన్ వారు అందజేసిన కంప్యూటర్స్, టివి ఏర్పాటు చేశారు. ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పించారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

CHANGE OF NAME

I, **ARUNA PASUPULETI** (Old Name), W/o. **GATTUPALLI JOHNBABU**, Resident of Door No:25-18-120, 6th Line, Near Appadala Company, Sampath Nagar, Guntur, Guntur District - 522504, Andhra Pradesh. I have changed my name as **GATTUPALLI NAGA ARUNA** (New Name) W/o. **GATTUPALLI JOHNBABU**. Hereafter my name is known as **GATTUPALLI NAGA ARUNA** (New Name) W/o. **GATTUPALLI JOHNBABU**.

LOSS OF PASSPORT

I, **MALE KOTESWARA RAO** S/o. **MALE CHANNAIAH**, R/o. Door No:6-63, Turakapalem, Guntur Rural, Guntur District, AP. I lost my original Passport **No.N6957808** (Issued on: 03`03`2016 & Expiry on 02`03`2026) while I was travelling from my house to Turakapalem Center for xerox by two-wheeler on 08-11-2025. If anybody finds it, please inform me throught cont: **97047 48668.**

దస్తావేజులు పోయినవి

తల్లిపనేని లక్ష్మి, భర్త. రంగారావు, తుర్లపాడు గ్రామం, ఎడ్లపాడు(మం), పల్నాడు జిల్లా చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు నెం.4968/2007 మరియు లింక్ దస్తావేజు నెం.2056/2004 సందెపూడి నుండి జాలాది వచ్చు మార్గ మధ్యలో పోయినవి. దొరికిన వారు తెలియజేయగలరు. సెల్: 7036999791

THOTAKURA RAMAKOTAIAH COLLEGE OF EDUCATION
Ganapavaram - 522619, Nadendla MDL, Via Chilakaluripet, Guntur Dist

B.Ed Admissions 2025-26 Spot (Cat A) & Management Quota (Cat B) Seats

B.Ed Seats (Cat A. & B) are available for the Batch 2025-26. Applications are invited from eligible candidates with or without EdCET -2025. Applications along with Xerox Copies of Certificates shall be submitted in the college office on or before 14.11.2025 at 5.00 p.m.

Secretary & Correspondent
08647 256257

JAVERA B.Ed COLLEGE
Ganapavaram - 522619, Nadendla MDL, Via Chilakaluripet, Guntur Dist

B.Ed Admissions 2025-26 Spot (Cat A) & Management Quota (Cat B) Seats

B.Ed Seats (Cat A. & B) are available for the Batch 2025-26. Applications are invited from eligible candidates with or without EdCET -2025. Applications along with Xerox Copies of Certificates shall be submitted in thecollege office on or before 14.11.2025 at 5.00 p.m

Secretary & Correspondent
9949466317

తాపీ పని అడ్డుపెట్టుకుని చోరీలు

-గిద్దలూరులో 15 కేజీల వెండి ఆభరణాల చోరీ

-పొన్నూరు, తెనాలిలో నగలు అమ్మకం

-కనిపెట్టిన సీసీఎస్ పోలీసులు

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణానికి చెందిన ఏలూరు చెన్నయ్య తన మిత్రుడు బూర్ల గడ్డ సుబ్రహ్మణ్యంతో కలిసి తాపీ పని చేస్తున్నట్లు నటిస్తూ గుట్టు చప్పుడు కాకుండా ఆలయాల్లో వెండి ఆభరణాలు చోరీ చేసేందుకు ఉపక్రమించారు. ఈ నేపథ్యంలో గత బుధవారం రాత్రి ఒంగోలు సిసిఎస్ పోలీసులు పొన్నూరు పట్టణంలోని షరాఫ్ బజార్లో నగల దుకాణంలో తనిఖీలు నిర్వహించి వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. తాపీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు అనుకుంటున్నా వీరు నగలు దొంగలు అనగానే పొన్నూరు ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఆలయాల్లో చోరీలు చేస్తూ మధ్యవర్తులతో వెండి ఆభరణాలను నగలు దుకాణాల్లో విక్రయిస్తూ సమాజంలో పెద్ద మనుషుల్లాగా చలామయినవుతున్నారు. గత నెల 23న గిద్దలూరు తాపీ పనికి సుబ్రహ్మణ్యంతో వెళ్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో 15 కేజీల వెండి భరణాలను దొంగిలించారు. గుట్టుచప్పుడు కాకుండా పొన్నూరులో 4 కేజీలు తెనాలిలో మరికొంత నగలును విక్రయించారు. గిద్దలూరు పోలీసులు దేవాలయంలో వెండి ఆభరణాలు చోరీ ఘటనను చాలెంజిగా తీసుకొని గిద్దలూరు సీఐ సురేష్‌తో ఒక బృందం బుధవారం రాత్రి పొన్నూరు షరాఫ్ బజార్ వచ్చి ఓ షాపులో తనిఖీలు నిర్వహించగా సుమారు 4 కేజీల వెండి ఆభరణాలను స్వాధీన పరుచుకున్నారు. నిందితులైన ఏలూరు చెన్నయ్య, బూర్లగడ్డ సుబ్రహ్మణ్యం ఇళ్లకు సిసిఎస్ పోలీసులు వెళ్లి ఏలూరు చెన్నయ్య ఇంట్లో కొంత నగదుతో పాటు వెండి ఆభరణాలు స్వాధీనపరుచుకున్నారు. సమాచారం తెలుసుకున్న ఏలూరు చెన్నయ్య పరారయ్యాడు. పోలీసులు సుబ్రహ్మణ్యాన్ని అదుపులోకి తీసుకొని విచారించగా షరాఫ్ బజార్లో వెండి వస్తువులు విక్రయించినట్లు తెలిపారు. ఏలూరు చెన్నయ్య ఇటీవలే శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేశాడు. ట్రస్ట్ బోర్డు సభ్యుడు చెన్నయ్య దొంగ అని తెలియటంతో పట్టణంలో తీవ్ర చర్చ మొదలైంది. ఈ విషయమై టీడీపీ వర్గీయులు నోరుమెదపక పోవడంతో పట్టణంలో చర్చనీయమైంది.

వేగంగా ఏబీసీ సెంటర్ నిర్మాణ పనులు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సుప్రీం కోర్ట్ ఆదేశాల మేరకు గుంటూరు నగరంలో వీధి కుక్కలను ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా వాటికి శాస్త్రీయ పద్ధతిలో కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు(ఏబిసి) చేయడానికి తగిన ఏబిసి సెంటర్ ని పొన్నూరు రోడ్ లో వేగంగా నిర్మాణం చేస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో కమిషనర్ అధ్యక్షతన ఏబిసి కమిటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ఇటీవల మేనేజ్మెంట్ ఆఫ్ స్ట్రే యానిమల్స్ పై నిర్దేశిత మార్గాదర్శకలు జారీ చేసిందన్నారు. గుంటూరు నగరంలో కూడా వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను చేపట్టడం ద్వారా వాటి సంతతిని తగ్గించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే ప్రతి రోజు వీధి కుక్కల సమస్యలపై పలు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. జిఎంసికి ప్రత్యేకంగా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ని కేటాయించాలని పశుసంవర్ధక శాఖకు లేఖ రాస్తున్నామన్నారు. జంతు ప్రేమికులు కూడా వీధి కుక్కల సమస్యల పరిష్కారానికి జిఎంసి చేపట్టే చర్యలకు సహకరించి ప్రజల సమస్యలు తీర్చడంలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ సత్యనారాయణ, ఏడి చక్రవర్తి, విఎఎస్ ఈశ్వరరెడ్డి, జిఎంసి సిఎంఓహెచ్ డాక్టర్ పి.శాంతి కళ, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, కమిటి సభ్యులు ప్రదీప్ జైన్, ప్రజారోగ్య విభాగ సూపరిండెంట్ పోలేశ్వరరావు పాల్గొన్నారు.

టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీనియర్ నాయకులు పేర్కొన్నారు. గురువారం మంగళగిరి నాంచారమ్మ చెరువు ప్రాంగణంలోని పద్మశాలి బహూత్తమ సంఘం కల్యాణ మండపంలో నూతన మండల, పట్టణ కమిటీలు, క్లస్టర్, యూనిట్, బూత్, వార్డ్, గ్రామ, అనుబంధ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు అన్ని కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించి వారికి అభినందనలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలకు, ప్రజలకు విశ్వసనీయంగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ముందుగా టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. నూతన కార్యవర్గంతో పార్టీకి కొత్త ఉత్సాహం వచ్చిందని కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ వివిధ కమిటీలలో నియమితులైన వారు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ చొరవతో నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల విస్తృత స్థాయి తనిఖీలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పట్టణంలో విద్యుత్‌శాఖ అధికారులు విస్త్రుత స్థాయిలో గురువారం తనిఖీలు నిర్వహించి పలువురిపై కేసులు నమోదు చేశారు. విద్యుత్ శాఖ సీఆర్‌డీఏ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ ఎం శ్రీనివాస్, ఈఈ వై ఏడుకొండలు, విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్ఏ కరీం ఆధ్వర్యంలో 36 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా అధికలోడు వినియోగించుకుంటున్న 64 సర్వీసులను గుర్తించి రూ. 5,16,400 అపరాధ రుసుము విధించారు. అ్యనధికారికంగా విద్యుత్ వినియోగిస్తున్న రెండు సర్వీసులపై రూ. 80వేలు, గృహ వినియోగానికి కనెక్షన్ పొంది వాణిజ్య అవసరాలకు వాడుకుంటున్న రెండు సర్వీసులకు రూ. 15వేలు వెరసి మొత్తం రూ. 6,11,400 అపరాధ రుసుము విధించారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరం కింద పరిగణించబడుతుందని, విద్యుత్ చౌర్యానికి పాల్పడేవారిపై కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష ఉంటుందని విద్యుత్ అధికారులు హెచ్చరించారు. దాడులలో విద్యుత్ డీఈఈలు ఆర్ ఆశోక్‌కుమార్, ఎ గురునాధరావు, డి శ్రీనివాసరావు, కె రవికుమార్, 11 మంది ఏఈఈలు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

దేశ భద్రతను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత

విశాలాంధ్ర, దుగ్గిరాల : దేశభద్రతను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని,మనమంతా జాగ్రత్తగా, శాంతియుతంగా ముందుకు సాగాలని భారత ప్రజాస్వామ్య లౌకిక రాజ్యాంగ పరిరక్షణ సమితి అధ్యక్షుడు షేక్ సుభాని పిలుపునిచ్చారు. దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట మెట్రోస్టేషన్ సమీపంలో జరిగినభారీ పేలుళ్ళ ఘటనపై ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం మండల కేంద్రం దుగ్గిరాల ముర్తుజానగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేలుళ్ళ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపిందన్నారు. ఈ దుర్ఘటనలో సామాన్య ప్రజలు 12 మంది మృతి చెందగా 24 మంది గాయపడడం పట్ల తీవ్ర విచారంవ్యక్తం చేశారు. ఢిల్లీ ఎర్రకోట ప్రాంతం దేశగౌరవానికి ప్రతీక అని, అటువంటి ప్రదేశంలో పేలుళ్ళు జరగడం దురదృష్టకరమని అన్నారు. పేలుళ్ళలో మృతి చెందిన వారికుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, అసలు కారణాలను వెలికితీయాలన్నారు. దుశ్చర్యలకు కారకులైన దుండగులను, వారి భాగ్యస్వాములను, వారి వెనుక ఉన్న అసలైన కుట్రదారులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే ఇలాంటి ఘటనలను అరికట్టవచ్చున్నారు. మైనార్టీ సమాజం తరపున శాంతి, ఐక్యత, సహనం అనే విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఘటనలకు పాల్పడేందుకు ముష్కరులు మరోసారి సాహసం చేయకుండా కేంద్ర ప్రభుత్వం తగిన విధంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తొలుత దాడిలో మరణించినవారి ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమావేశంలో మైనార్టీ నేతలు షేక్ హుస్సేన్ సాహెబ్, మహబూబ్ జిలానీ పాల్గొన్నారు.

రైతు సదస్సు

విశాలాంధ్ర, దుగ్గిరాల : మండల పరిధిలోని పెదకొండూరు గ్రామ దళితవాడలోని గురువారం కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మన్నవ నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచు మాటి అజయ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు,సిఐటియు నాయకులు మంచికలపూడి భాగ్యరాజు,రైతు సంఘం జిల్లా నాయకులు యార్లగడ్డ బ్రహ్మేశ్వరరావు,స్థానిక భూ పోరాట కమిటీ నాయకురాలు దాసరి విజయలక్ష్మి, కుంపటి పుల్లయ్య,గుంటూరు చిన్న సుబ్బయ్య,బుల్ల విజయ్ కుమార్, బి.సూర్యప్రకాష్ రావు,కొండూరు యాకోబు,కె.రాయప్ప,కే.సంజయ్ కుమార్,కే.సతీష్ కుమార్,రైతులు పాల్గొన్నారు.

శనగ సాగుపై అవగాహన

విశాలాంధ్ర-యడ్లపాడు: బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు గురువారం మండలంలో శనగ రైతులకు అవగాహన కల్పించారు.గ్రామీణ అవగాహన కృషి అనుభవ పథకంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.నగేష్,ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సత్య గోపాల్, మాట్లాడుతూ విత్తడానికి ముందు కార్బ0డిజం తో విత్తన శుద్ధి చేయాలన్నారు. మండల వ్యవశాఖాధికారి ఏ హరిప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

నేడు 'విశాలాంధ్ర'లో ఈఎస్ఐ ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయవాడ: ఈఎస్ఐ విజయవాడ ఈస్ట్, టౌన్ డిస్పెన్సరీ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు విశాలాంధ్ర ప్రధాన కార్యాలయం చంద్రంబిల్డింగ్స్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు విశాలాంధ్ర ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు బి. వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుమూడి మురళీకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎ.సురేశ్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో బ్లడ్ షుగర్, బీపీ, ఈసీజీ, పరీక్షలు జరుపుతారు. ఈఎస్ఐ కార్పొరేట్ ఆసుపత్రుల నుంచి నేత్ర, న్యూరాలజీ, జనరల్ మెడిసిన్, ఈఎన్టీ తదితర స్పెషలిస్ట్ వైద్యులు పరీక్షలు చేసి మందులు ఇస్తారు. కాబట్టి అందరూ కుటుంబ సభ్యులతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించు కోవలసినదిగా వారు కోరారు.

ఓటర్ల మ్యాపింగ్ 3 రోజుల్లో పూర్తి చేయాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) 2025లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ 3 రోజుల్లో పూర్తి చేయాలని గుంటూరు తూర్పు 95 నియోజకవర్గ ఈఆర్ఓ, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బిఎల్ఓలు, సూపర్వైజర్లను ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం ఎస్ఐఆర్‌పై గుంటూరు పశ్చిమ (94), తూర్పు (95) నియోజకవర్గాల బిఎల్ఓలకు స్థానిక శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2002 అనంతరం ప్రస్తుతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) జరుగుతుందన్నారు. బిఎల్ఓలు 2002 ఓటర్ జాబితాలోని ఓటర్లలో ప్రస్తుతం ఉన్న ఓటర్లతో, ప్రోజెనీ(సంతతి) మ్యాపింగ్‌కి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి బిఎల్ఓ తమకు కేటాయించిన ప్రాంతాల్లో మ్యాపింగ్‌ని వేగంగా చేయాలన్నారు. మ్యాపింగ్ ఖచితత్వంగా, జాప్యం లేకుండా జరిగేలా సూపర్వైజరీ అధికారులు క్షేత్ర స్థాయిలో ఉండి పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, ఏఈఆర్ఓలు బి..శ్రీనివాసరావు, రాంబాబు, సూరజ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ నాగ మల్లేశ్వరరావు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

రక్షణ చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: సమాజంలో ప్రతి బాలిక నైతిక విలువలతో చదువుకుంటూ రక్షణ చట్టాలపైన అవగాహన ఉండాలని గుంటూరు దిశ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.నారాయణ అన్నారు. స్థానిక సంతోష్ నగర్‌లో గుంటూరు డిస్ట్రిక్ట్ పోలీస్, కార్ప్ఉమెన్స్ కళాశాల సంయుక్తంగా ఏర్పాటు చేసిన మహిళా చట్టాలు అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి అధ్యక్షత వహించారు. కళాశాల కరస్పాండెంట్ ఎం సత్యవాణి మాట్లాడుతూ నేటి యువత ఆకర్షణకు లోను కాకుండా తల్లిదండ్రులు ఏ ఉద్దేశంతో కళాశాలకు పంపించారో ఆ ప్రకారంగా చదువుకుని తల్లిదండ్రులకు కళాశాలకు పేరు తేవాలని ఆమె అన్నారు. సిఐ నారాయణ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సైబర్ నేర గాళ్ళు ఫోన్ ద్వారా డబ్బులు ఎలా దొంగిలిస్తారో విద్యార్థులకు వివరిస్తూ ఇదే విషయాన్ని తమ తలి దండ్రులకు కూడా తెలియజేయాలని చెప్పారు.

ముఖ్యనాయకులతో ఎమ్మెల్యే కన్నా సమీక్ష

విశాలాంధ్ర- సత్తెనపల్లి: సత్తెనపల్లి పట్టణం 6వ వార్డు నందు ముఖ్య నాయకులతో, సచివాలయ అధికారులతో సమీక్షా సమావేశాన్ని సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ గురువారం నిర్వహించారు. వార్డులోని ప్రజలు తీసుకువచ్చిన గృహ పెన్షన్ సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. వార్డుల్లో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకు వస్తే త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేసారు. కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను నాయకులు ప్రతి ఇంటికి వివరించాలని తెలియజేశారు.

టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ డివిజన్ కమిటీలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే మాధవి స్వయంగా కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ నేతలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ బలంగా ఉండాలంటే మనమంతా కలసి ఐక్యంగా ఉండాలన్నారు. ప్రజలతో మమేకమవ్వడం, కార్యకర్తలతో నిరంతరం కలసి ఉండటం తన ధ్యేయమని, ఇందుకోసం ప్రతి మంగళవారం మహిళల గ్రీవెన్స్ డే, బుధవారం కార్యకర్తలతో ముఖాముఖి, గురువారం ఫీల్డ్ విజిట్స్, శుక్రవారం గ్రీవెన్స్ డే కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నాను. ప్రజలతో ఎప్పుడూ మమేకమయ్యే నాయకుడికి ఎప్పటికీ ఓటమి రాదు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మేయర్ కోవెలమూడి రవీంద్ర, దేగల ప్రభాకర్, మల్లె ఈశ్వర్ రావు, నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి తదితరులు హాజరయ్యారు.

ఫ్లెక్సీ ఏర్పాటు-ఆగిన నిర్మాణాలు

విశాలాంధ్ర-తాడికొండ : మసీదు, హిందూ దేవాలయ నిర్మాణ పనులు వివాదాస్పదం కావడంతో పంచాయతీ, రెవెన్యూ, పోలీస్ అధికారులు స్పందించారు. స్థానిక తహసీల్దార్ మెహర్ కుమార్ 145 నోటీసు జారీ చేశారు. సర్వే నెంబర్ 369/2, 370లో ఎవరైనా అనధికార నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో పంచాయతీ సిబ్బంది గురువారం నిర్మాణదారులను హెచ్చరిస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. వివాదాలకు దిగితే కఠినంగా అణిచివేస్తామని పోలీసులు సైతం హెచ్చరించారు.

ఏఎన్‌యూ అభివృద్ధిలో ఆచార్య రత్నషీలామణి కీలకపాత్ర

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అభివృద్ధిలో ఆచార్య కె.రత్నషీలామణి కీలకపాత్ర పోషించారని తాత్కాలిక వీసీ కె.గంగాధరరావు తెలిపారు. ఏపీ ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షురాలిగా నియమితులైన ఆమెకు ఏఎన్యూ ఉద్యోగులు, పరిశోధకులు గురువారం ఘన సన్మానం చేశారు. కార్యక్రమానికి వీసీ గంగాధరరావు ముఖ్య అతిథిగా, పరీక్షల నియంత్రణ అధికారి శివప్రసాదరావు అధ్యక్షత వహించారు. గౌరవ అతిథులుగా తాత్కాలిక రెక్టర్ ఆర్.శివరాంప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌కుమార్, పాలకమండలి సభ్యులు జగదీష్ నాయక్, సుమంత్‌కుమార్, ఫార్మసీ ప్రిన్సిపాల్ తేజోమూర్తి, ఓఎస్డీ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. వీసీ గంగాధరరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి రత్నషీలామణి చేసిన సేవలు అపారమని అన్నారు.

పంట పొలాలను పరిశీలన

విశాలాంధ్ర-మాచవరం: మొంతా తుఫాన్ కారణంగా ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. పత్తి మిరప వరి పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలను తెలియజేశారు. ముఖ్యంగా మిర్చి పంటలో వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. మెగ్నీషియం అమ్మోనియా సల్ఫేట్ యూరియా పైపాటుగా చల్లుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఏడిఏ శ్రీకృష్ణదేవ రాయలు, ఏవో కె.రామమ్మ, రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర- మాచర్ల : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు స్థానిక గ్రంథాలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు మాచర్ల గ్రంథాలయ ఇంచార్జ్ అధికారిని మాచర్ల మెర్సీ తెలిపారు. గురువారం స్థానిక గ్రంథాలయ ఆవరణలో ఆమె మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా వారోత్సవాలు జరగనున్నట్టు తెలిపారు.

దళిత, గిరిజన, మైనార్టీలపై పెరుగుతున్న దాడులు

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య

విశాలాంధ్ర-మంగళగిరి : దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులు ఆందోళనకరంగా ఉన్నాయని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో పట్టణ కౌన్సిల్ సమావేశం పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితులు, గిరిజనులు, మైనార్టీలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక న్యాయ సమానత్వం ఆత్మగౌరవం కోసం ఈ నెల 18న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారం చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా మత విద్వేషాలు సామాజిక అశాంతి పెరిగిపోయాయని ఆయన అన్నారు. అదేవిధంగా గుంటూరు సీపీఐ కార్యాలయంలో ఈ నెల 27, 28 తేదీలలో పార్టీ శిక్షణ తరగతులకు హాజరవ్వాలని ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, నాలుగో వార్డు శాఖ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, రత్నాల చెరువు శాఖ కార్యదర్శి ఆకురాతి శ్రీనివాసరావు, 17వ వార్డు శాఖ కార్యదర్శి గండికోట దుర్గారావు, టిడ్కో శాఖ కార్యదర్శి చేట్రోలు రంగా, బాపనపల్లి వెంకటేశ్వరరావు, నందం చిన్న, అహ్మద్ బేగ్, గంజి శ్రీనివాసరావు, బందా శ్రీను పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు కృష్ణాజిల్లాలో
దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు
విలేకరులు కావలెను
ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న అభ్యర్థులు అర్హులు
పనిచేయవలసిన కృష్ణాజిల్లా మండలాలు :
నాగాయలంక, పామర్రు, ఉంగుటూరు, గూడూరు, గుడ్లవల్లేరు, పెడన రూరల్,
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ : 8074662146, 9490338489
గమనిక : ఆయా ప్రదేశాలల్లో స్థానికులై ఉండాలి
విశాలాంధ్ర జిల్లా కార్యాలయం
ఈడేపల్లి, ఆంజనేయస్వామి గుడి ఎదుట, మచిలీపట్నం

నేటి నుంచే గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర, కూచిపూడి : కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ-మొవ్వ తృతీయ శ్రేణి శాఖ గ్రంథాలయంలో ఈనెల14వ తారీఖు నుంచి 20వతారీకువరకు వారం రోజులు పాటు నిర్వహించే58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ప్రారంభించనున్నట్లు గ్రంథాలయ అధికారిణితూములూరి కృష్ణకుమారి గురువారం వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ప్రతి రోజు వ్యాసరచన చిత్రలేఖనం ఆటల పోటీలు నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు. వారం రోజులు పాటువివిధ అంశాలలో నిర్వహించే పోటీలలో విజేతలకు ముగింపు రోజైన 20వతారీకు బహుమతి ప్రధానోత్సవ వేడుకలునిర్వహిస్తామని వివరించారు. అలాగే మండలంలోని పెడసనగల్లు, కాజ, కోసూరు, పెదముత్తేవి తృతీయ శ్రేణి శాఖా గ్రంథాలయాలలోఈవేడుకలు ఆయా గ్రంథాలయ పాలకులు ఆధ్వర్యంలో జరుగుతాయి.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వమండలం నిడుమోలు జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్ (జూనియర్ కాలేజీ) లోని జాతీయ ఉపకార వేతనాల పరీక్షలకు హాజరయ్యే 8వతరగతి విద్యార్థులకు నీలిమ టీచర్ వితరణతోనేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఆమెతో పాటు ప్రధానోపాధ్యాయులు రాలు కాసాని అరుణ, ఉపాధ్యాయులుఇక్బాల్, పోతురాజు, మీర్ ఖమర్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు. ఈ పాఠశాల నుంచి 16 మంది డిసెంబర్ 7నజరిగేపరీక్షలకు హాజరవుతారని ప్రధానోపాధ్యాయురాలు అరుణ తెలిపారు.

క్విజ్ పోటీలకు విద్యార్థులు

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వమండలంలోనికూచిపూడిశ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నతపాఠశాల విద్యార్థులు ఈనెల 27 28 తారీకులలోనిర్వహించే కౌశల్ క్విజ్ జిల్లాస్థాయి పోటీలకు నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు గురువారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమి రెడ్డి అనుపల్లవి భువనేశ్వరి తెలిపారు. పదవ తరగతి విద్యార్థులైనశీలంలిల్లిమ్మ, ఆర్. నాగ అనన్య, ఎనిమిదవ తరగతివిద్యార్థులైనకె. ఎఫ్. జాషువా, ఎన్. జ్యోతిశ్రీ ఈనెల మొదటి వారంలో జరిగిన ఆన్. లైన్ లో నిర్వహించిన కౌశల్ క్విజ్ పోటీలలో పాల్గొని విజేతలైజిల్లా స్థాయికి ఎంపికైన వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమ్మి రెడ్డి అను పల్లవి భువనేశ్వరి మరియు పాఠశాల ఉపాధ్యాయఉపాధ్యాయేతర సిబ్బంది తోపాటు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఏలేశ్వరపు ప్రశాంత్ అభినందించి రాష్ట్రస్థాయి పోటీలకు విజేతలవ్వాలని ఆకాంక్షించారు.

వరద బాధితులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర, కూచిపూడి : మొంధాతుఫానుకు వీచిన పెనుగాలుల కారణంగా భారీ వృక్షం కూలి ఇళ్ళు కోల్పోయిన ఇద్దరు మహిళలకు కూచిపూడి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబానికి మూడు వేల రూపాయల చొప్పునకూచిపూడి గ్రామ సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేసి బాధిత కుటుంబాలకు అండగా మేమున్నామని భరోసా కల్పించారు. కూచిపూడి పంచాయతీ పరిధిలోని బార్లపూడి రోడ్ లో పెట్రోల్ బంకు సమీపంలో పేరుమోను సీతమ్మ, అంగలవాణి లు నివసించే పాకలపై భారీ చింతచెట్టు కూలి పడిపోయింది. నిర్వాసితులైన బాధ్యత కుటుంబాలకు సాయంగా ఆ చిరు మొత్తాన్ని అందజేసినఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి తోపాటు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మొవ్వ మండల శాఖ చైర్మన్ పిట్టుశ్రీనివాసరావు, కన్వీనర్ తాళ్లూరి మోహన్ కుమార్, సెక్రటరీ మాతంగి కిషోర్ బాబు, డైరెక్టర్లు కళా రత్న డాక్టర్ వేదాంతం రాధేశ్యాం, పాగోలు రమేష్ బాబు, సహాయ కార్యదర్శి కాటూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తన్వికా షోరూం ప్రారంభం

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) : నగరంలో నూతనంగా తన్విక షోరూమ్ ను ఏర్పాటు చేశారు. ప్రముఖ సినీనటి బిగ్బాస్ ఫేమ్ ఆర్యన ముఖ్య అతిథిగా విచ్చేసి షో రూమ్ను లాంచనంగా ప్రారంభించారు అనంతరం షోరూంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల డ్రస్సులను పరిశీలించి వాటిని ధరించి ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. అనంతరం వాటి తయారీ విధానం తో పాటు ధరల వివరాలను కూడా నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆరియానా మాట్లాడుతూ నేటితరం యువతులు అందానికి ఎంత ప్రాముఖ్యత ఇస్తారో అలాగే దుస్తుల విషయములో కూడా అధిక ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. మగువల అందం మొత్తం వేసుకునే దుస్తుల్లోనే ఉంటుందని మగువలకు ఇష్టమైన డ్రెస్సులు కొనేందుకు ఎంత ధర అయినా సరే వెచ్చిస్తారని చెప్పారు. మగువుల అభిరుచుల కనుగుణంగా తన్విక షోరూంలో హై ఫాన్సీ డ్రెస్సెస్ ఏర్పాటు చేశారని ప్రతి డ్రెస్ అందంగా ఉందని పేర్కొన్నారు. తాను కూడా డ్రెస్సులు కొనుగోలు చేసినట్లు వివరించారు. తాను ఒక వెబ్ సిరీస్ లో నటిస్తున్నారని అది ఆహా లో ప్రదర్శితం అవుతుందని ఆ వెబ్ సిరీస్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు. అనంతరం తన్విక షోరూం యజమానులు వెంకట్, ప్రత్యూష మాట్లాడుతూ అకేషన్ ఏదైనా లోకేషన్ ఒక్కటే తన్విక డ్రెస్సెస్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. తమ వద్ద అన్ని రకాల డ్రెస్సెస్ అందుబాటులో ఉంటాయని వివరించారు. ఎత్నిక్ వేర్, డిజైనర్ టాప్స్, క్రాప్ టాప్స్, పంజాబీ డ్రెస్సెస్,టాప్స్ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు..... ట్రెండీ డిజైన్స్, ఎలిగేంట్ కలెక్షన్స్ అందుబాటు ధరలో లభిస్తాయన్నారు....

ఘనంగా శ్రీ రామ పాఠశాల బాలల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) : శ్రీరామ పాఠశాల బాలల దినోత్సవ వేడుకలు తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కనుల పండుగ జరిగాయి.ఈ వేడుకల్లో సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు సాంస్కృతిక, కళా ప్రదర్శనలు ఉపకరిస్తాయన్నారు.ప్రస్తుత పోటీయుగంలో విద్యార్థులు నిలదొక్కుకోవాలంటే వారికి చదువు మాత్రమే సరిపోదన్నారు. విభిన్న రకాల నైపుణ్యాలను కలిగిఉండాలన్నారు. చిన్ననాటి నుండే వారిలో పోటీతత్వాన్ని అలవరచుకోవాలని ఆయన సూచించారు. ఆదిశగా శ్రీరామ పాఠశాల యాజమాన్యం వారిని అన్ని రంగాల్లో ప్రోత్సాహించడం అభినందనీయమన్నారు. స్కూల్ కరస్పాండెంట్ బోణి సురేష్ కుమార్, డైరెక్టర్ బోణి మాధురి మాట్లాడుతూ ప్రతి ఏటా బాలల దినోత్సవ వేడుకలను తమ స్కూల్ అద్వర్యం లో అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులలో అంతర్గతంగాదాగివున్న ప్రతిభను సృజనాత్మక తను వెలికితీసి ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. వారు సమగ్రాభివృద్ధి సాధించి భవిష్యత్తు లో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా శిక్షణ ఇస్తున్నామని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, తమ ఉపాధ్యాయులు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు.

బస్టాండ్‌లో మదర్ ఫీడింగ్ రూమ్ ఏర్పాటు

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) : పండిట్ నెహ్రూ బస్టాండ్ 40వ నెంబర్ ప్లాట్ ఫామ్ లో రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ లేడీస్ సర్కిల్ ఆధ్వర్యంలో మదర్ ఫీడింగ్ రూమును ఏర్పాటు చేశారు. ఈ ఫీడింగ్ రూమును రౌండ్ టేబుల్ ఇండియా లేడీస్ సర్కిల్ ఏరియా చైర్ పర్సన్ దీపా శర్మ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రౌండ్ టేబుల్ ఇండియా లేడీస్ సర్కిల్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల కోసం ప్రత్యేకంగా టాయిలెట్స్ నిర్మిస్తున్నామని, అదనపు తరగతి గదులు కూడా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. విద్యార్థులు మహిళలకు వారి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను అవగాహన సదస్సుల రూపంలో తెలియజేస్తున్నట్లు వివరించారు. అనంతరం విజయవాడ లేడీస్ సర్కిల్ చైర్ పర్సన్ కాట్రగడ్డ అలేఖ్య మాట్లాడుతూ బస్టాండ్ ప్రాంగణంలో చంటి పిల్లలు తమ పిల్లలకు పాలు ఇచ్చే విషయంలో పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మానవ దృక్పథంతో మదర్ ఫీడింగ్ రూమును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ లేడీస్ సర్కిల్ ప్రతినిధులు, అమరావతి లేడీస్ సర్కిల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

జిమ్నాస్టిక్స్ క్రీడాకారులను అభినందించిన శాప్ చైర్మన్

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : ఆగస్టు 8 నుంచి 11, 2025 వరకు డెహ్రాడూన్‌లో నిర్వహించిన అక్రోబాటిక్స్ ట్రాంపోలిన్ జిమ్నాస్టిక్స్ జాతీయ ఛాంపియన్‌షిప్‌లో మన రాష్ట్ర జిమ్నాస్టిక్స్ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి 7 రజత పతకాలు మరియు 3 కాంస్య పతకాలు సాధించిన సందర్భంగా శాప్ చైర్మన్ ని విజయవాడ లో వారి కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ విజయాన్ని పురస్కరించుకొని, శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు క్రీడాకారులను అభినందించి, సత్కరించారు. ఆ తర్వాత శాప్ చైర్మన్ మాట్లాడుతూ, క్రీడాకారుల కృషిని ప్రశంసిస్తూ, వారు భవిష్యత్తులో మరిన్ని జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రభుత్వం తరపున వారికి రావలసిన క్రీడా ప్రోత్సాహాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జిమ్నాస్టిక్ అసోసియేషన్ సభ్యులు, క్రీడా శిక్షకులు గుంటూరు డిఎస్డిఓ అఫ్రోజ్ ఖాన్ పాల్గొన్నారు.